RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in




హైదరాబాద్ 16 జూలై 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:41

## జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలజిక్స్ యూనిట్‌కు ముఖ్య మంత్రి శంకుస్థాపన

## ప్రపంచ బల్క్ ఔషధాల రాజధానిగా హైదరాబాద్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 15:శామీర్పేట జీనోమ్ వ్యాలీలో ఉన్న బయోటెక్నాలజీ సంస్థ ప్రాణాలను మెరుగుపరిచే, రక్షించే ప్లాస్మా ఉత్పత్తి చికిత్సలను తయారు చేయడానికి అభివృద్ధి పరచడానికి పునాది వేసిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. శామీర్పేట జీనోమ్ వ్యాలీలో సంస్థ కొత్త యూనిట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రపంచ బల్క్ ఔషధాల రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటోంది. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్లు, 43 శాతం బల్క్ ఔషధాలు ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. కరోనా సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలది. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని కొనసాగించేలా నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకు సాగుతుందని, కొత్త పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తుందని, వారికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని చెప్పారు.రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా నగరంగా అభివృద్ధి చెందనుందని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల కోట్ల రూపాయల పెట్టుబడులు



తెలంగాణకు వచ్చాయని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా అధునాతన విధానాలను తీసుకురావడమే లక్ష్యమని, రాబోయే పదేళ్లలో తెలంగాణను ఒక లక్ష కోట్లు ఆర్థిక వ్యాప్తి కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ముందుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# మెదక్ కాంగ్రెస్ యువనేత హత్య

## యాక్సిడెంట్ అని హాస్పిటల్ తీసుకెళ్తే బుల్లెట్ గాయాలు




మెదక్ ప్రజాబలం ప్రతినిధిజులై 15మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు మరెల్లి అనిల్ (28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సోమవారం హైదరాబాద్? గాంధీభవన్? నుంచి సొంతూరికి తన కారులో వస్తుండగా వరిగుంతం సబ్?స్టేషన్? సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు విడిచాడు. ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.కుల్చారం ఎస్సై గౌస్ ఈరోజు ఉదయం ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి చూడగా, ఘటనా స్థలంలో నాలుగు బుల్లెట్లు లభ్యమయ్యాయి. దీంతో అనిల్? రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని ముందు భావించినా, బుల్లెట్లు లభించడంతో ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించారు. అనిల్ కుడి భుజం నుంచి 2 బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయే ముందు అనిల్ తన చేతిపై ఓ ఫోన్ నంబర్ రాసినట్లు తెలిపారు. అయితే అనిల్?పై ఎవరు కాల్పులు జరిపారు? ఎందుకు జరిపారు? హత్యనా? లేక ఆత్మహత్యనా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి సాయం చేసేవాడు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయేవాడు. సోమవారం హైదరాబాద్? గాంధీభవన్?లో కాంగ్రెస్? పార్టీ సమావేశానికి హాజరయ్యాడు. తిరిగి వస్తుండగా వరిగుంతం సబ్?స్టేషన్? సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు మాకు ఫోన్? వచ్చింది. వెంటనే హైదరాబాద్?లోని ప్రైవేట్? ఆసుపత్రికి తీసుకెళ్లాం. డాక్టర్లు పరిశీలించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అక్కడి నుంచి మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించాం. ఇక్కడికి వచ్చాక చూస్తే కుడి భుజంలో బుల్లెట్? గాయాలు అయినట్లు వైద్యులు తెలిపారు. – మృతుడు అనిల్ బంధువుఅనిల్? మృతి విషయం తెలుసుకున్న దళిత సంఘాలు, గ్రామస్థులు భారీ ఎత్తున మెదక్? ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రి వద్ద కొద్దిసేపు ఆందోళన నెలకొంది. సమగ్ర విచారణ జరిపి, త్వరలోనే నిందితులను అరెస్ట్? చేస్తామని పోలీసులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. శవపరీక్ష కోసం మృతదేహాన్ని మెదక్ మార్చురీలో భద్రపరిచారు.

అనిల్? బాడీలో 4 బుల్లెట్లు ఉన్నాయి. కుడి భుజంపై 3 బుల్లెట్లు, వెనక భాగంలో ఓ బుల్లెట్? ఉంది. బుల్లెట్లు శరీరం లోపలికి వెళ్లడం వల్ల ఒక ఎముక కూడా విరిగింది. 2 మీటర్ల దూరం నుంచి కాల్పులు జరిపినట్లు శవ పరీక్షలో తేలింది. – రమేశ్?, ఆర్థోపెడిక్ సర్జన్

భూ వివాదమే కారణమా? అనిల్?కు రియల్? ఎస్టేట్? వ్యాపారులతో విభేదాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్? నానక్?రామ్?గూడలోని ఓ 6 గుంటల భూమి విషయంలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో వివాదం ఉందని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు అనిల్? హత్యకు ఈ భూ వివాదమే కారణమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో ఆర్ అండ్ బి పరిధిలోని పలు రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నాడు కలిసి వినతి పత్రం ఇచ్చారు.పెరిగిన ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,డబుల్ రోడ్ నుండి ఫోర్ లేన్ రోడ్లుగా విస్తరణ చేపట్టాలని వారు మంత్రిని కోరారు. సుమారు 383 కోట్ల పనులకు సంబంధించిన ప్రపోజల్స్ ఈ సందర్భంగా మంత్రికి అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సంబంధిత పనులు మంజూరు కు చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

## అంతరిక్షం నుంచి క్షేమంగా భూమిపైకి చేరుకున్నశుభాంశు శుక్లా

వార్తా 7 లో

## మలక్ పేటలో కాల్పుల కలకలం

## సిపిఐ నేతను కాల్చి చంపిన దుండగులు





హైదరాబాద్: నగరంలోని మలక్ పేటలో కాల్పులు జరిపిన ఘటన కలకలం రేపుతోంది. మలక్పేటలోని శాలివాహననగర్ పార్క్ లో వాకర్స్ పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. దుండుగల కాల్పుల్లో చందు నాయక్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు శాలివాహననగర్ పార్కు వద్దకు చేరుకుని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. పార్క్ సమీపంలో సీసీటీవీ కెమెరాలు ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు. చందూనాయక్ అనే వ్యక్తి మంగళవారం ఉదయం శాలివాహననగర్ లోని పార్కుకు మార్నింగ్ వాక్కు వెళ్లాడు. మార్నింగ్ వాక్ చేసి, వర్కౌట్లు చేయడానికి వెళ్లిన వ్యక్తిపై ఒక్కసారిగా గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరపడం కలకలం రేపింది. కారం చల్లి నాలుగు రౌండ్స్ కాల్పులు జరిపారు. అతి సమీపం నుంచి కాల్చడంతో బుల్లెట్ గాయాలై.. తీవ్ర రక్తస్రావంతో చందు నాయక్ స్పాట్ లోనే మృతిచెందాడు. అసలక్కడ ఏం జరుగుతుందో అర్థంకాక చుట్టుపక్కల ఉన్నవారు భయాందోళనకు గురయ్యారు. మృతుడు చందు నాయక్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన వామపక్ష నాయకుడిగా గుర్తించారు. కాల్పులకు కారణాలు తెలియాల్సి ఉంది.



ప్రజాబలం

16 జూలై 2025 బుధవారం

# కార్పొరేట్ల యుద్ధ లాభాలు

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటివరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలో గాజాపై ఇజ్రాయిల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి క్షతగాత్రులయ్యారు. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్ మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) ఆక్షేపించింది. దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' పేరిట యూఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సెస్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించింది.లాభాల కోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాల కోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' నివేదిక తెలిపింది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయిల్ సైనిక వ్యయం 65శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో నిఘా, టార్గెటింగ్ కోసం మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలను వినియోగిస్తున్నది. 2023 అక్టోబర్ నుండి 2024 మార్చి వరకు, అజూర్ ఏఐ సేవల వినియోగం 64 రెట్లు, స్టోరేజ్ సేవలు 60 శాతం పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. దీంతో 2025 మొదటి త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ డాలర్ల ఆదాయంతో 18 శాతం లాభాల పెరుగుదలను నమోదు చేసిందని ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచింది. పాలంటీర్ టెక్నాలజీస్, ఐబీఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ యుద్ధం కోసం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చి వేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు భారీ యంత్రాలను సరఫరా చేస్తున్నాయి. బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ వంటి సంస్థలు.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, పాలంటిర్, లాక్‌హీడ్ మార్టిన్‌లలో పెట్టుబడులు పెడుతూ ఈ విధ్వంసంలో పరోక్షంగా పాల్గొంటు న్నాయి. ఈ నివేదికను ఇజ్రాయిల్, అమెరికా తిరస్కరించాయి. ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ను తొలగిం చాలని యూఎస్ సెక్రెటరీ జనరల్‌ను కోరాయి. అయితే ఇజ్రాయిల్‌తో వ్యాపార సంబంధాలను నిలిపి వేయాలని కార్పొరేట్ కంపెనీలకు ఫ్రాన్సెస్కా అల్బనీస్ సూచించారు. బీడీఎస్ (బైకాట్, డివెస్ట్ మెంట్, శాంక్షన్స్) ద్వారా ఒత్తిడి తెచ్చేందుకు ఆయా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరిం చాలని ఆమె పిలుపునిచ్చారు.







బెంగుళూరుకు చేరుకున్న టీపీసీసీ కాంగ్రెస్ నాయకులు..
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి లకు ఘన స్వాగతం పలికిన కర్ణాటక కాంగ్రెస్ నాయకులు..
మంగళవారంనాడు,బుధవారంనాడు బెంగుళూరులో జరగనున్న ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశంలో పాల్గొననున్న బిసి నేతలు.

## నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిసిన జీహెచ్ఎంసీ పిఆర్ఓ




హైదరాబాద్, జూలై 15: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ)గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన దశరథం సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా తో కలిసి మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ ఆయనకు తన అభినందనలు తెలియజేస్తూ, జీహెచ్ఎంసీ అభివృద్ధి పనులు, ప్రజా సేవా కార్యక్రమాలు మరింత ప్రాముఖ్యతతో ప్రజల దృష్టికి తీసుకెళ్లేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఏపీకి షాక్ ఇచ్చిన తెలంగాణ

### బనకచర్లపై చర్చకు ససేమిరా

### కేంద్రానికి తాజా లేఖ రాసిన ప్రభుత్వం

ఢిల్లీలో కేంద్ర మంత్రి సమక్షంలో రేపు జరిగే తెలంగాణ, ఏపీ సీఎంల సమావేశంలో బనకచర్లపై చర్చించాలని సింగిల్? ఎజెండా ఇచ్చిన ఏపీ. ఇప్పటికే కృష్ణాపై పెండింగ్?లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, నీటి కేటాయింపులు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు, డిండి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడం, తుమ్మడిహెట్టి వద్ద నిర్మించిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీల నీటి కేటాయింపుతో పాటు ఏబీఐపీ సాయం, ఇచ్చంపల్లి వద్ద 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతో ఇప్పటికే ఎజెండాను పంపించిన తెలంగాణ.

ఏపీ ఇచ్చిన బనకచర్ల ఎజెండాపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉదయాన్నే కేంద్రానికి మరో లేఖ రాసిన తెలంగాణ ప్రభుత్వం, రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చించాల్సిన అవసరం లేదని ఈ లేఖలో స్పష్టం చేసింది. జీఆర్ఎంబీ, సిడబ్ల్యూసీ, ఈఏసీ బనకచర్లపై తీవ్ర అభ్యంతరాలు తెలిపాయి. ఇప్పటివరకు బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవంటూ పూర్తి వివరాలను ఈ లేఖలో ప్రస్తావించారు. అందుకే చట్టాలను, ట్రిబ్యునల్? తీర్పులన్నీ ఉల్లంఘించే బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాల్సిన అవసరం లేదని ఉటంకించారు. గోదావరి%-%బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించటం అనుచితమని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని అందులో ప్రస్తావించింది.

## రాష్ట్రంలో గురుకులాల సమస్యలు పరిష్కారం చేయాలి

### సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి
### నాణ్యమైన భోజనాన్ని అందించి
### సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి
### ౨- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకులాల కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల సమస్యలను పరిష్కారం చేసి విద్యార్థుల సంక్షేమానికి నిధులు ఇవ్వాలని,సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, గురుకులాల విద్యాసంస్థల సమయాన్ని శాస్త్రీయంగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ సక్రునాయక్, మహాత్మా జ్యోతిభాపూలే గురుకులాల డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, ట్రైబల్ గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మీ, ఐఎస్ గారికి వినతిపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని టాయిలెట్స్ సరిపడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదని అన్నారు. అధికారులు నిధులు లేవనే పేరుతో నాణ్యమైన భోజనం కూడా అందించే చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అశాస్త్రీయమైన సమయపాలన వల్లన విద్యార్థులు ఉదయం 8:00 గంటలకే తయారు కావడం, కాలకృత్యాలు తీర్చుకుని ,విద్యాసంస్థలకు హాజరు కావడం అనేది వీలుకాకుండా ఉంది. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో 700పైగా విద్యార్థులు ఉంటున్న దగ్గర అనేక ఇబ్బందులు ఏదురవుతున్నాయని టీచర్లు క్వార్టర్స్ ఒక్క దగ్గర, విద్య సంస్థలు మరొక దగ్గర ఉన్నాయని అందుకే గురుకులాల సమయపాలన విద్యార్థులకు శాస్త్రీయమైన పద్దతిలో మార్పు చేయాలని కోరారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని అధికారులు ఎస్ఎఫ్ఐ బృందానికి తెలిపారు.వినతిపత్రాలు అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్ ,లెనిన్ గువేరా, జిల్లా నాయకులు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌ను సరిహద్దు ప్రాంతంలో జోరుగా రూ.2వేల నోట్ల మార్పిడి అక్రమ వ్యాపారం

న్యూ డిల్లీ జూలై 15: నేపాల్‌ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతంలో రూ.2వేల నోట్ల మార్పిడి అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నది. రూ.2వేల నోట్లు తీసుకొని వాటికి బదులుగా రూ.1200 నుంచి రూ.1600 వరకు ఇస్తున్నట్లు ఆదాయపు పన్నుశాఖ దర్యాప్తులో తేలింది. చెలామణి నుంచి పూర్తిస్థాయిలో నోట్లు ఆర్‌బీఐకి చేరలేదు. ఫిబ్రవరి నెలలో నేపాల్ సరిహద్దులోని అనేక ప్రాంతాల్లో లక్నోలోని ఆదాయపు పన్నుశాఖ దర్యాప్తు విభాగం దాడులు చేసి కీలకమైన ఆదేశాలు సేకరించింది. ఈ వ్యవహారంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నది.సరిహద్దుకు ఇరువైపులా నోట్లను మార్చే ఈ అక్రమ వ్యాపారం జోరుగా జరుగుతోందని ఆదాయపు పన్ను శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సరిహద్దులోని రక్సౌల్, రుపైదిహా, బర్హ్ని వంటి ప్రదేశాలకు ఆదాయపు పన్ను శాఖ బృందాలు విచారణ జరుపగా.. నోట్ల మార్పిడి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇందులో ఎక్కువగా నిరుద్యోగ యువకులను వాడుకుంటున్నారని.. ప్రతిగా వారికి కమిషన్ ఇస్తున్నట్లు తేలింది. అయితే, ప్రస్తుతం అధికారులు ఓ నోట్లు ఎక్కడికి పంపుతున్నారో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.ప్రస్తుతం నిబంధనల ప్రకారం రూ.2వేల నోట్లను ఆర్‌బీఐ కార్యాలయాలు, పోస్టాఫీస్‌లలో మాత్రమే డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉంది. రూ.30వేల వరకు పరిమితి ఉంది. ప్రస్తుతం ఆదాయపు పన్నుశాఖ నేపాల్ సరిహద్దులో ఉన్న పోస్టాఫీసులపై దృష్టి సారించాయి. గత కొంతకాలంగా రూ.2వేల నోట్లను ఎవరు మార్పిడి చేస్తున్నారో తెలుసుకునేందుకు ఐటీ ప్రయత్నిస్తున్నది. అయితే, నోట్లను మార్చుకునే వ్యక్తులు ఫేక్ ఐడీలను ఉపయోగిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు కోసం ఆదాయపు పన్నుశాఖ కొందరు ప్రైవేట్ వ్యక్తులను రూ.2వేల నోట్లతో నేపాల్‌కు పంపింది. అక్కడ వారంతా ఈ నోట్లను సులభంగానే మార్చుకున్నారు. ఆదాయపు పన్నుశాఖ ఈ ఆపరేషన్‌ను గోప్యంగా నిర్వహించారు. కనీసం పోలీసుల సహాయం తీసుకోకపోవడం విశేషం. ఈ దర్యాప్తు సమయంలో నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో వేలాది యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఆదాయపు పన్నశాఖకు సమాచారం అందింది. అక్రమ మసీదులు, మదర్సాలు, సమాధులను నిర్మించేందుకు అక్రమ మత మార్పిడిలకు దీన్ని ఉపయోగిస్తున్నారని.. తమిళనాడుకు చెందిన ఓ సంస్థ నిధులు సమకూరుస్తున్నట్లుగా సమాచారం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

## కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై టిడిపి పలు కీలకమైన సూచనలు

న్యూ ఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై పలు కీలకమైన సూచనలని తెలుగుదేశం పార్టీ చేసింది. ఈసీతో మంగళవారంఆరుగురు సభ్యుల టీడీపీ బృందం ఢిల్లీలో భేటీ అయింది. టీడీఎల్పీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు నేతృత్వంలో ఈసీ అధికారులని టీడీపీ నేతలు కలిశారు. టీడీపీ బృందంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, నేతలు కూన రవికుమార్, జ్యోత్స్న ఉన్నారు.కేంద్ర ఎన్నికల సంఘానికి ఓ లేఖను టీడీపీ బృందం అందజేసింది. ఈవీఎంలపై ఓటర్ల జాబితా పరంగా టీడీపీ నేతలు కీలక సూచనలు చేశారు. సీజీఏ (%జూా+%) ఆధ్వర్యంలో వార్షిక తృతీయ పక్ష ఆడిట్ నిర్వహించింది. పార్టీలు, ఎన్నికల విధానాల్లో మార్పులతో పాటు పలు అంశాలపై చర్చించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని ఈసీ తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలుచేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు.1947 - 48లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 - 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 - 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 - 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 - 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత - పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. 1975 - 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978-79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 1979-81 మధ్య కాలంలో వెస్టర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్ - చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984-89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 - 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 - 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# అల్బనీస్‌పై ఆంక్షలు అహంకారపూరితం

పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను దర్యాప్తు చేయడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం. యునైటెడ్ స్టేట్స్, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక యుద్ధప్రచారం నిర్వహిస్తున్నారన్న నెపంతో ఆమెపై ఆంక్షలు విధించడం ఏ రకంగానూ సమంజసం కాదు. ప్రజాస్వామ్యం గురించి అనునిత్యం నీతులు వల్లించే అమెరికా సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి స్వతంత్ర నిపుణురాలిపై ఈ రకంగా ఆంక్షలు విధించి విషమ పరిస్థితులకు గురిచేయడం కడు గర్హనీయం. ఒక రకంగా అంతర్జాతీయ సంస్థల ఉద్దేశాలను, లక్ష్యాలను అమెరికా ధ్వంసంచేస్తూ అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది అని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి కౌన్సిల్‌లోని దేశాలు ఆయుధ నిషేధం విధించాలని, ఇజ్రాయెల్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పిలుపునిచ్చారు. గాజా లో ఇజ్రాయెల్ ప్రవర్తనను జాతి నిర్మూలన చర్యలు, అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలుగా ఆమె అభివర్ణించారు. వృత్తి ఆర్థిక వ్యవస్థ నుండి జాతి విధ్వంసం వరకు అంటూ ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదికను ప్రచురించారు. 'ఆయుధ తయారీదారుల నుండి ఆర్థిక సంస్థల వరకు 48 మంది కార్పొరేట్ వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రభుత్వంతో వారి సహకారం ఆధారంగా లాభాన్ని ఆర్జించారు' అని ఆమె నివేదికలో ఆరోపించారు. దీనిని సహించని అమెరికా అన్యాయంగా ఆమెపై ఆంక్షలు విధించి తన దమననీతిని బట్టబయలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది.ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ని పదవినుండి తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్న అమెరికా ఒత్తిడి ప్రచారం చిట్టచివరికి విఫలమైన తర్వాత ఈ రకమైన ఆంక్షలు ముందుకువచ్చాయ ని స్పష్టంగా అర్థమవుతుంది. ఆమెపై ఇలా అన్యాయంగా ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థను మరింతగా బలహీనపరుస్తుంది. స్పెషల్ రిపోర్టర్లపై ఈ రకమైన ఏకపక్ష ఆంక్షలను అమెరికా విధించడం ఏమాత్రం సమంజసం కాదు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఇప్పుడు ఆస్తుల ఫ్రీజింగ్, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కొనడం బాధాకరం. 'ఈ ఆంక్షలు నన్ను తిరగకుండా నిరోధించవచ్చు. సాధారణంగా నాతో నిమగ్నమయ్యే వ్యక్తులపై ఈ ఆంక్షలు ప్రభావాన్ని చూపిస్తాయి. అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులకు ప్రమాదకరమైన సంకేతంగా నిలిచింది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికా తనపై ఆంక్షలు విధించడాన్ని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఖండించి ఈ ఆంక్షల చర్యను 'అపరాధ భావన'గా అభివర్ణించారు. 'శక్తివంతులు శక్తి లేని వారి కోసం మాట్లాడే వారిని శిక్షించడం బలానికి సంకేతం కాదు. అది అపరాధానికి సంకేతం. తనపై అమెరికా విధించిన ఆంక్షలను మాఫియా తరహా బెదిరింపులను తలపిస్తున్నాయి. విమర్శకులను శిక్షించే ప్రయత్నంలో భాగంగానే అమెరికా ఈ తరహా ఆంక్షలు విధిస్తూనే ఉంది అని అవగతం అవుతుంది. ప్రపంచ సమస్యలపై నివేదించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులలో ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒకరుగా ఉన్నారు. మానవ హక్కుల మండలి ప్రత్యేక విధానాలు అని పిలువబడే దాని కింద ప్రత్యేక రిపోర్టర్లను నియమిస్తారు. కౌన్సిల్ ఆదేశాన్ని నెరవేర్చడంలో స్పెషల్ రిపోర్టర్లు ఒక ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నారు.వారు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సమస్యలను పర్యవేక్షించడానికి, నివేదించడానికి నియమించబడిన స్వతంత్ర నిపుణులుగా కొనసాగుతారు. వారు జెనీవాలోని కౌన్సిల్‌కు, అలాగే న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా నివేదిస్తారు. ఈ నిపుణులు వారి వ్యక్తిగత హోదాలో పనిచేస్తారు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒక అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయవాది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఇంటర్నేషనల్ మైగ్రేషన్‌లో అనుబంధ స్కాలర్, మధ్యప్రాచ్యంలో నిపుణురాలు. ఆమె ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిపుణురాలుగా కొనసాగుతున్నారు. 2023 అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఆమె ఇజ్రాయెల్ యుద్ధ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతికోసం కృషి చేస్తూనే ఉన్నారు. గాజా ప్రాంతంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధాన్ని 'జాతిహత్య'గా ఫ్రాన్సెస్కా అల్బనీస్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని 'ఆధునిక చరిత్రలో అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ఆమె పేర్కొనడం గమనార్హం. అంతర్జాతీయ సంస్థలు నియమించిన వ్యక్తులపై దాడులు, ఆంక్షలు, బెదిరింపులను నియంత్రించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. శాంతి కోసం కృషి చేస్తున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు విధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. ఆంక్షలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలను వెనక్కి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిసహా అనేక సంస్థలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతిమంగా ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

## కనిపించని చంద్రబాబు మార్క్..

విజయవాడ, జూలై 15,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద పెద్ద భారం ఉంది. చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకానికి ఈ టర్మ్ అసలైన సమయమని విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. 1995 నుంచి 2004 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి పదవిని నిలుపుకోగలిగారు. తనకు తానే ముఖ్యమంత్రిని కానని, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని ప్రకటించుకున్నారు.

ఇక ఆకస్మిక తనిఖీల పేరుతో అధికారులను హడలెత్తించారు. చంద్రబాబుకు గ్లామర్ లేదు. కానీ తన రాజకీయ చాణక్యంతో పలు మార్లు ఒంటిచేత్తో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని తన చేతుల్లోకి తీసుకున్నా కార్యకర్తలను, నందమూరి కుటుంబ సభ్యలను ఒప్పించి మెప్పించగలిగారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయనను ప్రజలు ఎంచుకున్నది కూడా ఆయన నాయకత్వం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకమే. అందుకే ప్రజలు గెలిపించారు. 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పటికీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు. అందుకు తగిన సమయం లేదని ఆయన చెప్పిన కారణాన్ని జనం నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే హైదరాబాద్ నుంచి రాజధానిని అమరావతికి తరలించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసినా అనేక కారణాలతో జాప్యం జరగడంతో ప్రజలు కూడా చంద్రబాబు చెప్పిన మాటలను విశ్వసించారు. ఇప్పుడు చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చారు.

అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. అయితే చంద్రబాబు మార్క్ పాలన ఇప్పటి వరకూ ప్రారంభం కాలేదన్న అభిప్రాయం ప్రజల్లో కనపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలను ఆలస్యంగా అమలు చేయడమే కాకుండా అభివృద్ధి పనులను కూడా వేగంగా చేయకపోవడంతో కొంత భిన్నమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేరెన్నిక గన్న పరిశ్రమలు ఏపీకి రాలేదు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయినా అవి పూర్తవుతాయో లేదో తెలియడం లేదు. ఎందుకంటే సరైన వాతావరణ పరిస్థితులు కనిపించడం లేదు. దీనికి తోడు మళ్లీ అదనంగా ఇరవై వేల ఎకరాల భూమిని సేకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎవరూ హర్షించడం లేదు.. ఏడు పదులు దాటిన వయసులోనూ ఆయన ఇప్పటికీ కష్టపడుతున్నారు. కంపెనీలు రాక కోసం అనేక పర్యటనలు చేస్తున్నారు. ఢిల్లీకి వరసబెట్టి తిరుగుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సింగపూర్ పర్యటనకు కూడా వెళుతున్నారు.

పరిశ్రమల స్థాపన కోసం ఆయన ఐదు రోజుల పాటు సింగపూర్ లోనే ఉంటారు. రేపు ఢిల్లీకి వెళుతున్నారు.

రెండు రోజులు అక్కడే ఉండి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజక్టులు, నిధులు గురించి ప్రయత్నం చేయడానికే ఢిల్లీకి వెళుతున్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతి రాజధాని మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అయితే పక్కా ప్రణాళికతో వెళుతున్నప్పటికీ అనుకోని అవాంతరాలు ఈసారి కూడా ఆయన అనుకున్నది నెరవేరుతుందా? లేదా? అన్న అనుమానం అందరిలోనూ ఉంది. మరి చంద్రబాబు ఈ గండం నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ

విజయనగరం, జూలై 15, చారిత్రక బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ ఎంపిక అయ్యింది. ఈ అవార్డును విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జులై 15న ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.బొబ్బిలి వీణ సరస్వతి వీణగా ప్రసిద్ధి గాంచింది. ఈ సంగీత వాద్యాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా చూస్తారు. వీణ నిర్మాణంలో ఉపయోగించే పనస మరియు సంపంగి చెక్కలతో తయారుచేయడం ఈ వీణ యొక్క ప్రత్యేకత. ఇక్కడ తయారయ్యే గిఫ్ట్ వీణలు కూడా విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. వీటిని జ్ఞాపికలుగా ప్రసిద్ధ వ్యక్తులకు బహూకరించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. బొబ్బిలి వీణ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గౌరవాలను సంపాదించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వీణను చూసి అభినందించగా, జి-20 సదస్సు, విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో వీణ ప్రదర్శనలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. బొబ్బిలి వీణ చిత్రంతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రించబడ్డాయి. వీణలు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి అవుతుండటంతో ఈ హస్తకళకు మంచి మార్కెట్ ఏర్పడింది.వీణ తయారీ ప్రధానంగా బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతుంది. ఈ గ్రామంలోని దాదాపు పలు కుటుంబాలు బొబ్బిలి రాజుల కాలం నుంచి వీణ తయారీలో నిమగ్నమై జీవనం కొనసాగిస్తున్నాయి. గతంలో వీణ తయారీకి వినియోగించే పనస కలప కొరత ఏర్పడిన నేపథ్యంలో కలప కొరతను అధిగమించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పనస చెట్ల సాగును పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది ఈ కళను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ఓడీఓపీ కింద లభించిన ప్రస్తుత గుర్తింపు బొబ్బిలి వీణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింతగా పెంచనుంది. సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న బొబ్బిలి వీణ, భారతీయ కళా సంపదకు గొప్ప ప్రతీకగా నిలుస్తోంది.

## కలకలం రేపుతున్న విజయిసాయి ట్వీట్



విజయవాడ, జూలై 15, నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానేమో కానీ రాజకీయం మాత్రం నా నుంచి దూరంగా లేదు" అంటూ అప్పట్లో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఇప్పుడు విజయసాయిరెడ్డికి కరెక్ట్‌గా సరిపోతుంది. తనకు ఈ రాజకీయాలు వద్దు వ్యవసాయం చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయి ఆరు నెలలు దాటింది. అయినా సరే ఆయనను మాత్రం రాజకీయాలు వదలడం లేదు. ఏదో రూపంలో రాజకీయాల్లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఎక్కువైంది. వీటికి తోడు ఆయన చేసిన ట్వీట్ మరింత ఆసక్తిని రేపుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే మాత్రం ఆయన రాజకీయ రంగ పునఃప్రవేశానికి రెడీ అయినట్టు స్పష్టమవుతోంది. అయితే ఏ పార్టీలోకి వెళ్తారు ఆయనకి ఉన్న ఆప్షన్స్ ఏంటో ఒక్కసారి పరిశీలిస్తే... విజయసాయిరెడ్డి వైసీపీలోకి రావాలని ఓ వర్గం నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ మధ్య వైసీపీ సోషల్ మీడియాలో కూడా విజయసాయి రెడ్డి రీ ఎంట్రీపై చర్చ సాగింది. దీన్ని కొందరు స్వాగతిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తే ప్రత్యర్థులకు చుక్కలే అంటూ కూడా కొందరు కామెంట్ చేశారు. దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా అదే రేంజ్‌లో ఉన్నారు. ఆయన్ని నమ్మే పరిస్థితిలో జగన్ లేడనే వాళ్లు లేకపోలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంపై విజయసాయిరెడ్డి ఘాటుగానే విమర్శలు చేశారు. సజ్జల, వైవి సుబ్బారెడ్డిన టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పించారు. జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోయినప్పటికీ వారి మాటలు విని తనపై ద్వేషం పెంచుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ని మళ్లీ వైసీపీ అక్కున చేర్చుకుంటుందా అనేది అనుమామే. అయితే ఇంతకంటే దారుణంగా మాట్లాడిన వాళ్లనే జగన్ అక్కున చేర్చుకొని మంత్రిపదవులు ఇచ్చారని వారితో పోల్చుకుంటే విజయసాయిరెడ్డి చాలా బెటర్ అంటున్నారు. బొత్స, ధర్మాన ప్రసాదరావు, వంశీ లాంటి వాళ్లను గుర్తు చేస్తున్నారు.ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానించినా మిగతా నాయకులతో పొసగడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారిపై విమర్శలు చేసిన వ్యక్తి ఇప్పుడు వారితో కలిసి పని చేసే పరిస్థితి ఉంటుందా అనేది అనుమానే అంటున్నారు. ఆయన స్థాయికి తగ్గట్టు ఉండదని భవిష్యత్‌లో ఎలాంటి పదవుల్లో కూడా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే మాట గట్టిగా వినిపిస్తోంది. అందుకే అలాంటి ఆలోచన విజయసాయిరెడ్డి చేయకపోవచ్చని మాట బలంగా వినిపిస్తోంది. రెండో ఆప్షన్ బీజేపీ. విజయసాయిరెడ్డికి బీజేపీ అధినాయకత్వం వద్ద మంచి పలుకుబడే ఉంది. వైసీపీతో పోల్చుకుంటే బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు. కేవలం రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతలు మాత్రమే అభ్యంతరం చెప్పే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి నెల్లూరు బీజేపీ వరకు అందరూ ఆయన్నిఆహ్వానించే వాళ్లే అంటున్నారు. ఉన్న రెండు ఆప్షన్స్‌లో దీనికే విజయసాయిరెడ్డి మొగ్గు చూపుతారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భగవద్గీత శ్లోకం చెప్పిన విజయసాయి రెడ్డి బీజేపీలోకి వెళు_న్నట్టు హింట్ ఇచ్చారనే వారు ఉన్నారు. ప్రతిపక్షంతోపాటు అన్ని రాజకీయా పార్టీలు రాజధర్మాన్ని పాటించాలనే స్టేట్మెంట్‌తో తన ట్వీట్ ప్రారంభించారు. కర్మణ్యే వాధికారస్తే అనే శ్లోకంతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కర్మలను ఆచరించడంపైనే అధికారము ఉంటుందని వాటి ఫలితాలపై ఉండదని చెప్పుకొచ్చారు. ఆ ఆ ఫలితాలకు కారణం కాకూడదని అలాగనే పనులు చేయకుండా ఉండొద్దని అన్నారు. ఇది కచ్చితంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై ఇచ్చిన హింటే అంటున్నారు అభిమానులు. ఈ ట్వీట్‌పై మరో వాదన కూడా వినిపిస్తోంది. లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డిని మరోసారి సిట్ పిలిచింది. దానిని ఉద్దేశించే పెట్టి ఉంటారని అంటున్నారు. సిట్ విచారణ ఫలితం ఎలా ఉన్నా సరే నీకు తెలిసింది చెప్పి రావడం ధర్మం అనే యాంగిల్‌లో ఈ ట్వీట్‌ను డీ కోడ్ చేస్తున్నారు మరికొందరు. ఏమైనా సరే విజయసాయిరెడ్డి మాత్రం ఒక్క ట్వీట్‌తో అందరి బుర్రలకు పని చెప్పారు. ఆయన సీఏ బుర్రలో ఏముందో తెలియదు కానీ దాన్ని డీ కోడ్ చేసే పని మాత్రం సోషల్ మీడియాకు ఇతరులకు ఇచ్చేశారు. దీనిపై ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా సిట్ విచారణకు వచ్చినప్పుడు ఆయన చెప్పే విషయాల కోసం మరికొందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అన్యమత ఉద్యోగస్తులకు భానుప్రకాష్ రెడ్డి బంపర్ ఆఫర్

తిరుమల అన్యమత ఉద్యోగస్తులను తొలగించి శుద్ధి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అందరిని తొలగించే ప్రక్రియ టీటీడీ ప్రారంభించిందని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రరెడ్డి అన్నారు. రాజశేఖర్ బాబు ప్రతి ఆదివారం ప్రార్థనలకు వెళ్తారు.. నిన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐలయ్య కారుపై ప్రైస్ ది లార్డ్ అని స్టికర్ వేసుకుంటాడు. 22 న జరిగే ధర్మకర్తల మండలి సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తాం. డిప్యూటీ ఇంజనీర్ ఇంట్లో సోదాలు చేస్తే హిందూ దేవుళ్ళ విగ్రహాలు ఒక్కటి కూడా లేదు. అన్ని ఏసు కు సంభందించిన చిహ్నాలు, సాహిత్యాలు మాత్రమే ఉన్నాయి. సస్పెండ్ చేయడం కాదు. సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ పెరుగుతుంది.

# భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..?

అమరావతి, జూలై 15,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తొత్తుగా మారారంటూ వైసీపీ నేతలు విమర్శించవచ్చు గాక. కానీ ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తారని మరోసారి రుజువయింది.

ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది. అందుకు కారణం పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలోనే సున్నితంగా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారంటున్నారు. జనంనాడి పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమారావతికి మరో ముప్ఫయి వేల ఎకరాలు అదనంగా రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. తొలి దశలో ఇరవైవేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ సమీకరణ జరిపే గ్రామాల్లో గ్రామ సభలను కూడా అధికారులు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ సేకరించిన భూములకు సంబంధించి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వలేదని, కొత్తగా మళ్లీ భూసమీకరణ ఏందంటూ రైతులు కొంత వ్యతిరేకించారు. తొలిదశలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చిన భూములకు ఇంకా రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వకుండానే మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు. నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది. తొలుత తీసుకున్న ముప్ఫయి ఏడు వేల ఎకరాలకు సంబంధించి భూమిని అభివృద్ధి చేయకుండానే మరోసారి ల్యాండ్ పూలింగ్ అంటూ వెళితే రైతుల్లో కూడా నమ్మకం కలగడం లేదని, తాము ఇప్పటికే తొలిదశలో భూములు ఇచ్చి పదేళ్లు దాటుతున్నా తాము కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, కనీసం తమకు ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించుకునైనా పిల్లల పెళ్లిళ్లు చేస్తామని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అదనంగా సేకరించాల్సిన భూమి విషయంలో పునరాలోచించుకుంటే మంచిదని సూచించారు.

గతంలో కూడా హోం శాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో మహిళలను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నార... అదనపు భూసమీకరణపై విపక్షాల నుంచి ప్రజల నుంచి కూడా వ్యతిరేకత వస్తుందని, అది వైసీపీకి అడ్వాంటేజీగా మారే అవకాశముందని, ఆ అవకాశం ఇవ్వకూడదని పవన్ మంత్రివర్గ సమావేశంలోనే అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇందుకు నాదెండ్ల మనోహర్ కూడా ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, బలవంతపు భూ సమీకరణ చేయవద్దని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు అదనపు భూ సమీకరణపై కనీసం మిత్ర పక్షాలతో మాట మాత్రమైనా చెప్పకుండా, కూటమిలోని మిగిలిన పార్టీల అభిప్రాయం తెలుసుకోకుండా మంత్రులు ప్రకటన చేయడాన్ని కూడా పవన్ తప్పుపట్టినట్లు తెలిసింది. దీంతోనే అదనపు భూ సమీకరణ విషయంలో కొన్నాళ్లు ఆగాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద ఏడాది కాలంలో తొలిసారి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్గ సమావేశంలో పవన్ తప్పుపట్టినట్లయిందని జనసేన నేతలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

విశాఖపట్టణం, జూలై 15, ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు.

ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

## భారత్ జలవ్యూహం..

శ్రీనగర్, జూలై 15, (న్యూస్ పల్స్) పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలు ధ్వంసమయ్యాయి. 11 ఎయిర్ బేస్‌లపై భారత్ వైమానిక దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్‌లోని విమానాలు కూడా ఎగరలేని పరిస్థితి నెలకొంది. ఈ ఆపరేషన్ తర్వాత భారత్ ఏం చేయగలతో నిరూపితమైంది. అయినా పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. సింధూ జలాల ఇవ్వకపోతే యుద్ధం చేస్తామని ప్రకటిస్తోంది. అయినా మోదీ పాకిస్తాన్ నీటితో గేమ్స్ మొదలు పెట్టారు.సింధూ జల ఒప్పందం (1960) భారత్?పాకిస్తాన్ మధ్య నీటి వనరుల పంపిణీకి కీలకం. ఈ ఒప్పందం ప్రకారం, బియాస్, రావి, సట్లెజ్ నదులు భారత్‌కు, ఇండస్, చినాబ్, ఝీలం నదులు పాకిస్తాన్‌కు కేటాయించబడ్డాయి. అయితే, 2025 ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఈ ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం భారత్‌కు నీటి వనరులపై ఎక్కువ నియంత్రణను ఇచ్చింది, ఫలితంగా పాకిస్తాన్‌లో నీటి కొరత, వరదల వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మరో నదిపైనా భారత్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో చినాబ్ నదిపై నిర్మితమవుతున్న క్వార్ హైడ్రో ప్రాజెక్టు ఒక రన్?ఆఫ్?ది?రివర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. ఈ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది.క్వార్ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం 19% పనులు పూర్తయ్యాయి, రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.4,500 కోట్ల అంచనా వ్యయం ఉంది, ఇందులో రూ.3 వేల కోట్లు రుణాల ద్వారా సేకరించబడుతున్నాయి. చినాబ్ నది పాకిస్తాన్‌కు కేటాయించిన నది కావడంతో, క్వార్ ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని నియంత్రించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది పాకిస్తాన్ వ్యవసాయానికి, ముఖ్యంగా ఇండస్ నదీ వ్యవస్థపై ఆధారపడే పంటలకు సవాళ్లను సృష్టించవచ్చు.సింధూ జల ఒప్పందం సస్పెన్షన్, క్వార్ వంటి ప్రాజెక్టుల త్వరితగతిన నిర్మాణం భారత్ నీటి వనరులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తోందని సూచిస్తున్నాయి. ఇది భారత్‌కు శక్తి భద్రతను పెంచడమే కాక, పాకిస్తాన్‌పై ఒత్తిడిని కూడా పెంచుతుంది. సిందూ ఒప్పందం పునఃసమీక్షకు భారత్ పట్టుపడుతోంది. అది జరిగేలోగా క్వార్ ప్రాజెక్టు పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. అది పూర్తయితే పాకిస్తాన్ చినాబ్ నదికి నీటిని విడుదల చేయడం అనివార్యం అవుతుంది. మొత్తంగా భారత్ నుంచి పాకిస్తాన్‌కు వెళ్లాల్సిన సిందు జలాలు, పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి రావాల్సిన చినాబ్ జలాలతో మోదీ గేమ్స్ మొదలు పెట్టారు.

## కేరళలో కలకలం రేపుతోన్న జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి
## గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది మృతి

కోయంబత్తూర్ జూలై 15 : కేరళ లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఈ ఏడాది ఇప్పటివరకు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బారినపడి మరణించిన వారి సంఖ్య 26కు పెరిగింది. కేరళ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.కేరళలోని మొత్తం 35 జిల్లాలకుగాను 33 జిల్లాలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ ప్రభావం చూపుతోంది. కేవలం దిమా హసావో, హెయిలకండి జిల్లాల్లో మాత్రమే ఆ వ్యాధి ప్రభావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం అన్ని జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. దేశంలోని మొత్తం జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులలో ఒక్క కేరళలోనే 50 శాతం ఉన్నాయని తెలిపింది.ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...



విజయనగరం, జూలై 15, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది.పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు.ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది.టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆర్టీసీ టిక్కెట్లపై 100 వరకు తగ్గింపు

అనంతపురం, జూలై 15ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బంపరాఫర్ ప్రకటించింది.. బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం నుంచి కొన్ని ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులు ఛార్జీలను తగ్గించారు. ఈనెల 31 వరకు తగ్గింపు ఛార్జీలు అమల్లో ఉంటాయని.. వెన్నెల ఏసీ, స్లీపర్ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించినట్లు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు ఈ ఛార్జీలు తగ్గించామన్నారు. అనంతపురం నుంచి వెళ్లడంతో పాటుగా తిరుగు ప్రయాణంలో కూడా ఈ ఛార్జీలు వర్తిస్తాయన్నారుతాడిపత్రి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గతంలో బస్ ఛార్జీ రూ.1105 ఉంటే.. తాజాగా ఆ రేటు రూ.884కు తగ్గించారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు గతంలో రూ.961 ఉంటే.. తాజాగా రూ.817కు తగ్గించారు. అనంతపురం నుంచి చెన్నైకు గతంలో రూ.832 ఉంటే.. తాజాగా దానిని రూ.708కు తగ్గించారు. అనంతపురం నుంచి తిరుపతికి గతంలో రూ.579 ఉంటే.. తాజాగా ఆ ధరను రూ.493కు తగ్గిస్తూ ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంటే ఒక్కో రూట్‌లో రూ.100 నుంచి రూ.150 వరకు ఛార్జీలను తగ్గించింది ఆర్టీసీప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్ఎం సుమంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాసం కావడంతో పెద్దగా ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో.. ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నామన్నారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఊరట లభించింది అని చెప్పాలి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.అనంతపురం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని ఆయా డిపోల్లో బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏసీ బస్సుల్లోనే ఎక్కువశాతం ఛార్జీలను తగ్గించారు. ఆ డిపోలో నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల టికెట్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

# ఇరిగేషన్ శాఖ మాజీ ఛీఫ్ ఇంజినీర్ ఆస్తులపై ఏసీబీ తనిఖీలు



హైదరాబాద్ నీటి పారుదల శాఖ మాజీ చీఫ్ ఇంజినీర్ మురళీధర్ రావు ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ లోని మురళీధర్ రావు ఇంట్లో కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అదుపులో రిటైర్డు ఈఎన్సీ మురళీధర్ రావు వున్నారు. అయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేసింది ఏసీబీ. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ లలో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఇంజినీర్ ఇన్ చీఫ్ గా పని చేస్తూ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణ. మొత్తం 10 ప్రాంతాలలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన కోయిల ఆళ్వార్ తిరుమంజనంతిరుమల

శ్రీవారి ఆలయం శాస్త్రోక్తంగా కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిచాం. రేపు శ్రీవారి ఆలయంలో అణివార అస్థానం పర్వదినం సందర్భముగా, ఇవాళ శ్రీవారి ఆలయాన్ని శుద్ది చేశామని టిటిడి ఈఓ శ్యామల రావు అన్ఆరు. సంవత్సరానికి నాలుగు సార్లు కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం అలాగే వైకుంఠ ఏకాదశి ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్, అదనపు ఈవో అందరూ పాల్గొన్నారు. మూలవిరాట్కు తెల్లని వస్త్రాన్ని కప్పి ఆలయ అంతర్భాగంలో శుద్ది కార్యక్రమం నిర్వహించామని అన్నారు.వివిధ పరిమళాలతో కలిపిన మిశ్రమంతో ఆలయ గోడలను శుద్ధి చేయడం జరిగింది . శుద్ధి కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన నూతన నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) డైరెక్టర్ గా నియమితులైన ప్రొఫెసర్ వెంకట రమణ.. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణలు దగ్ధం

నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన చాపల మల్లికార్జునరావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూడ్ కావడంతో బలుపు పగిలి మంటలు సోఫా మీద పడి గృహోపకరణ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి, సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మల్లికార్జున రావు తో పాటు భార్య నవదుర్గ కు గాయాలయ్యాయి.

# భారత్‌కు బిగ్ బూస్ట్,

భారత్ అంటేనే పుష్కలమైన సహజ వనరులకు కేరాఫ్ అడ్రస్. ఆంగ్లేయులు మన వనరులను కొల్లగొట్టినా.. కోట్లాది మంది భారతీయులకు ఈ పుణ్యభూమి తన సంపదను పంచుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలకు, ఖనిజ వనరులకు విపరీతమైన డిమాండ్ నెలకొన్న వేళ.. భారత్‌కు బూస్ట్‌నిచ్చే వార్తను శాస్త్రవేత్తలు అందించారు. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని తెలిపారు. వాటిని వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఆ ఖనిజ సంపదను వెలికితీస్తే, దేశ అవసరాలకు సరిపోయేంత ఉంచుకుని, మిగిలినవి విదేశాలకు ఎగుమతి చేసుకోవడం ద్వారా.. ఆదాయం పొందే, అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఆత్మనిర్భర్ భారత్ కింద.. దేశానికి కావాల్సిన వస్తువులు, ఉత్పత్తులను మనమే తయారుచేసుకునే ప్రక్రియకు ఇది మరింత ఊతమిస్తుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్ లాంటి దేశాలకు.. ఏ వస్తువైనా భారీగానే డిమాండ్ ఉంటుంది. మన లాంటి దేశాలు.. ఇతర దేశాల నుంచి ఎన్ని వస్తువులను దిగుమతి చేసుకున్నా.. ఇంకా అవసరం పడుతూనే ఉంటాయి. దేశ జనాభా అవసరాలు తీరాలంటే దిగుమతులూ భారీగా ఉండాల్సిందే. ఇలాంటి తరుణంలో ఈశాన్య ప్రాంతం వ్యూహాత్మక, కీలకమైన ఖనిజ వనరులకు ఒక కొత్త కేంద్రంగా ఉద్భవించిందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) వెల్లడించింది. క్లీన్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రక్షణ తయారీ రంగాలకు అత్యవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (భూమిలోని అరుదైన మూలకాలు), గ్రాఫైట్, వెనాడియం, లిథియం, కోబాల్ట్ లాంటి ఖనిజాలు ఈశాన్య ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని.. జీఎస్ఐ నిర్వహించిన అధ్యయనాలు, అన్వేషణలు చెబుతున్నాయి. ప్రపంచంలోనే రేర్ ఎర్త్ మాగ్నెట్స్ (భూమిలోని అరుదైన మూలకాల)కు ప్రధాన ఎగుమతిదారుగా ప్రస్తుతం చైనా ఉంది. భూమిలోని అరుదైన మూలకాలు, తయారైన మూలకాల ఎగుమతులపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా ఆంక్షలు విధించింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అత్యంత కీలకం. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 540 టన్నుల మాగ్నెట్ దిగుమతి చేసుకోగా.. అందులో 80 శాతానికి పైగా చైనా నుంచి దిగుమతి చేసుకుంది. యూరోపియన్ క్లీన్ ఎనర్జీ రంగం కూడా తన రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అవసరాల్లో దాదాపు 98 శాతం చైనా నుంచి దిగుమతి చేసుకుంటుంది. చైనా విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలతో పాటు భారత్‌లోనూ తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై స్పందించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్.. భారత్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, ఇతర సప్లై చైన్ వెతికేందుకు ఒక మేల్కొలుపు లాంటిదని గత నెలలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశీయంగా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో.. చైనా ఆంక్షలు.. మన దేశంలోనే వనరులను వెలికితీసే ప్రక్రియ ఆవశ్యకతను మరోసారి గుర్తు చేశాయి. అలాంటి వనరుల కోసం భారత్‌లో డిమాండ్ పెరుగుతున్న సమయంలో ఈశాన్య ప్రాంతంలో ఉన్న అరుదైన ఖనిజ సంపదకు సంబంధించి.. జీఎస్ఐ 57 పేజీల నివేదికలో వెల్లడించడం గమనార్హం. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ నిధులతో ఈశాన్య ప్రాంతంలో ప్రస్తుతం అనేక ప్రాజెక్టులు జరుగుతున్నాయి.

భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలపైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలు.. 2.62 లక్షల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఇది దేశం మొత్తం భౌగోళిక ప్రాంతంలో 8 శాతం. ఈశాన్య ప్రాంతం ప్రత్యేకమైన భూగర్భ నిర్మాణాన్ని కలిగి ఉండి.. ఒఫియోలైట్ బెల్టులు, ఆల్కలైన్-అల్ట్రామాఫిక్ కాంప్లెక్స్‌లు, గ్రాఫైట్-బేరింగ్ స్కిస్టులతో కూడినవని.. అనేక ముఖ్యమైన ఖనిజాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తున్నాయని జీఎస్ఐ పేర్కొంది. టెక్నాలజీ అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ వైపు భారత్ సిద్ధమవుతున్న తరుణంలో.. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఖనిజ వనరులు కీలక పాత్ర పోషించనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మన దేశంలో సహజ ఫ్లేక్ గ్రాఫైట్‌కు అత్యంత ముఖ్యమైన దేశీయ వనరుగా అరుణాచల్ ప్రదేశ్ అవతరించింది. వెస్ట్ సియాంగ్, పాపుమ్ పారే, లోయర్ సుబన్సిరి జిల్లాల్లో గ్రాఫైట్ ప్రధాన నిక్షేపాలను గుర్తించారు. అక్కడ 17.89 మిలియన్ టన్నులకు పైగా గ్రాఫైట్ వనరులు ఉన్నాయని జీఎస్ఐ అంచనా వేసింది. ఈ ప్రాంతంలోని గ్రాఫైట్ సాధారణంగా 5 శాతం నుంచి 25 శాతం వరకు స్థిర కార్బన్ కంటెంట్‌తో కూడిన సన్నని మధ్యస్థ ఫ్లేక్‌లను కలిగి ఉంటుందని తెలిపింది. ఇది లిథియం-అయాన్ బ్యాటరీ అనోడ్‌ల వంటి వాటికి అనుకూలమైన ముడి పదార్థంగా చేస్తుందని పేర్కొంది. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లోనే మరో ప్రధాన ఖనిజం వెనాడియంను గుర్తించారు. స్టీల్ మిశ్రమాలు, ఇతర పారిశ్రామిక అవసరాల్లో ఈ వెనాడియంను ఉపయోగిస్తారు. 13.79 మిలియన్ టన్నుల వెనాడియం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో జీఎస్ఐ చేసిన పరిశోధనల్లో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు తెలిసింది. అస్సాంలో వెయ్యి నుంచి 5 వేల పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) గాఢతతో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు జీఎస్ఐ కనుగొంది. మేఘాలయలో 3,646 నుంచి 5,100 పీపీఎం మధ్య భూమిలోని అరుదైన మూలకాలు విలువలను చూపించాయని పేర్కొంది అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం రాష్ట్రాల్లో లిథియం నిక్షేపాల సూచనలు ఉన్నాయని జీఎస్ఐ నివేదిక వెల్లడించింది. అయితే వీటి అన్వేషణ ఇంకా ప్రారంభ దశల్లోనే ఉన్నప్పటికీ.. మన దేశం లిథియం కోసం దిగుమతులపైనే భారీగా ఆధారపడటాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. వీటికి సంబంధించి మరింత అన్వేషణ చేయాల్సిందే. అదే సమయంలో భూరసాయన సర్వేలు, పెట్రోగ్రాఫిక్ అధ్యయనాల ద్వారా లక్ష్యంగా చేసుకుని నాగాలాండ్, మణిపూర్‌లోని ఒఫియోలైట్ కాంప్లెక్స్‌లతో సంబంధం ఉన్న నికెల్, కోబాల్ట్‌ను కనుగొన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లోని పురాతన శిలల ఆనవాళ్లుగా నికెల్, కోబాల్ట్ ఉన్నాయని.. వాటిని ఆర్థికంగా తిరిగి పొందడానికి అత్యాధునిక టెక్నాలజీ అవసరమని తెలుస్తోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న కీలక ఖనిజాల పరిశోధనలను మరింత వేగవంతం చేయడానికి.. 2024-25లో క్రిటికల్ మినరల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (సీఎంఏపీ)ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద.. మణిపూర్-నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని లాటరైట్, కార్బొనేషియస్ శిలలు, ఆల్కలైన్ కాంప్లెక్స్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంపై దృష్టి సారించనున్నారు. ఈ ఈశాన్య రాష్ట్రాలు వివిధ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్నాయి.

చైనా, భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి ఐదు దేశాలు భారత ఈశాన్య ప్రాంతానికి సరిహద్దులుగా ఉన్నాయి. ఈ భౌగోళిక స్థానం దేశ ఈశాన్య ప్రాంతానికి జాతీయ భద్రత, దేశ యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద సరిహద్దు వాణిజ్యం, ఆర్థిక ఏకీకరణ పరంగా వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. అంతేకాకుండా ఈశాన్య రాష్ట్రాల్లో భూభాగం ఎక్కువగా కొండలు, పర్వతాలు, లోయలు, విశాలమైన నదీ లోయలు, విస్తృతమైన అటవీ విస్తీర్ణంతో నిండి ఉంది. ఇవన్నీ అక్కడి గొప్ప జీవవైవిధ్యాన్ని చూపిస్తున్నప్పటికీ.. రవాణా పరంగా, మౌలిక సదుపాయాల పరంగా అనేక సవాళ్లను దేశం ముందు ఉంచుతున్నాయి. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ.. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఖనిజ సామర్థ్యం కారణంగా మరింత ఆసక్తికరంగా, ఆకర్షించే విధంగా ఉంది. ఈ పరిశోధనలు దేశ భవిష్యత్తుకు కొత్త దారులు తెరుస్తాయని ఆశిద్దాం.

# తాట తీస్తున్న ఈగల్ టీమ్...

హైదరాబాద్, జూలై 15 వ్యసనం అనేది ఏడూళ్ల ప్రయాణం లాంటిదని వెనకటికి పెద్దలు చెప్పేవారు. అది ఎంత నిజమో మరోసారి తేలింది. భాయ్ బచ్చ ఆగయా అని పోలీసులు మెసేజ్ చేయడమే ఆలస్యం.. 14 మంది దాకా వచ్చారు. వారిలో ఐటీ ఉద్యోగులు ఉన్నారు. విద్యార్థులు ఉన్నారు. ప్రాపర్టీ మేనేజర్లు కూడా ఉన్నారు. వీరందరిలో నాలుగు సంవత్సరాల కొడుకు ఉన్న జంట కూడా వచ్చింది. వీరంతా వచ్చింది వారి కేసుల పరిష్కారానికో.. ఇంకోదానికో కాదు.. సమాజం అత్యంత హేయంగా భావించే ఓ పదార్థం కోసం.. అలా పదార్థం కోసం వచ్చి చిక్కిపోయారు. పోలీసుల చేతిలో అడ్డంగా బుక్కయ్యారు..తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అక్రమాలు.. ఆక్రమణలు.. అతిక్రమణలు జరగకుండా హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చింది.

ఆక్రమణలకు గురైన చెరువులకు జీవం పోస్తోంది. ఇదే క్రమంలో మత్తు పదార్థాలకు బానిసలై తెలంగాణ ప్రజలు ఆగం కావద్దు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చారు. ఈగల్ అనేది తెలంగాణ పోలీసింగ్లో ఒక ప్రత్యేకమైన విభాగం. ఈ విభాగం మఫ్టీ లో పనిచేస్తుంది. మామూలుగా అయితే హైదరాబాద్ నగరంలో పబ్ లు, క్లబ్ లు, రెస్టారెంట్లపై పోలీసులు తరచూ దాడులు చేస్తుంటారు. మత్తు పదార్థాలు స్వీకరించే వారిపై నిఘా పెడతారు. వారికి పరీక్షలు నిర్వహించి అదుపులోకి తీసుకుంటారు. ఆ తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి డి అడిక్షన్ సెంటర్ కు పంపిస్తారు. మత్తు పదార్థాలు తీసుకున్నారని సమాచారం అందినప్పుడు మాత్రమే పోలీసులు రంగంలోకి దిగుతారు. అయితే రేవంత్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈగల్ అనే వ్యవస్థ ఇందుకు పూర్తి భిన్నమైనది. మత్తు పదార్థాల మూలాలను దెబ్బ కొట్టడానికి ఈ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ ఆశయాల మేరకు ఈ విభాగం పని చేస్తోంది. ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపుతోంది. వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నది.

విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించి.. మత్తు పదార్థాల మూలాలను పెకిలించే ప్రయత్నం చేస్తున్నది. అందువల్లే హైదరాబాదులో మత్తు పదార్థాలు ఒక పట్లగా ఇప్పుడు లభ్యం కావడం లేదు. మత్తు పదార్థాల రాకను ప్రభుత్వం తొక్కి పెట్టిన నేపథ్యంలో.. వేరే మార్గాల వైపు అక్రమార్కులు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ ప్రయత్నాలను కూడా తొక్కి పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. హైదరాబాద్ నగరంలో భిన్న వర్గాల ప్రజలు ఉంటారు. భిన్న వ్యాపారాలు కూడా సాగుతుంటాయి. అయితే కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం.. విపరీతమైన మత్తు కోసం చట్ట విరుద్ధమైన పదార్థాలను స్వీకరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఈగల్ అనే వ్యవస్థను తెరపైకి తీసుకురావడం వల్ల వీరికి మత్తు పదార్థాల రాక ఆగిపోయింది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నవారికి పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. హైదరాబాదులో మత్తు పదార్థాల వినియోగదారులను పక్కా స్కెచ్ తో ఈగల్ సభ్యులు పట్టుకున్నారు. ఇటీవల ఈగల్ సభ్యులు నిర్వహించిన ఓ ఆపరేషన్లో సందీప్ అనే మత్తు పదార్థాల డీలర్ అరెస్ట్ అయ్యాడు. అతని ఫోన్లో ఉన్న 100 మందికి పోలీసులు భాయ్ బచ్చ ఆగయా అనే పేరుతో మెసేజ్ చేశారు. దీంతో రెండు గంటల్లో 14 మంది పోలీసులు చెప్పిన లొకేషన్ కు వచ్చారు. ఇందులో భిన్న వర్గాల ప్రజలు ఉన్నారు.

ఓ జంట తమ నాలుగు సంవత్సరాల కుమారుడితో పోలీసులు చెప్పిన లొకేషన్ కు రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పోలీసులు నిర్వహించిన పరీక్షలలో వారందరూ మత్తు పదార్థాలు తీసుకున్నట్టు తేలింది. దీంతో వారందరినీ డి అడిక్షన్ సెంటర్ కు తరలించారు. ఇటీవల ఈగల్ ప్రత్యేకమైన ఆపరేషన్ చేపట్టింది. ఇందులో సందీప్ అనే డీలర్ దొరికిపోయాడు. అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడం మొదలుపెట్టారు. తద్వారా అతడు చెప్పిన వివరాల ఆధారంగా మత్తు పదార్థాలు విక్రయించే వ్యక్తులపైన ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాదు మత్తు పదార్థాలు కొనుగోలు చేసే వారిపై కూడా కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. దీంతో ఈగల్ అంటే హడల్ ఏర్పడింది. ముఖ్యమంత్రి రేవంత్ తీసుకువచ్చిన ఈ వ్యవస్థ పట్ల ప్రజలకు సదాభిప్రాయం కలుగుతోంది

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్

న్యూఢిల్లీ, జూలై 15, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున?న విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి.

వాణిజ్యం విషయంలో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు.

ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది. ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు. కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి.

బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది.

ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

# భారీగా తగ్గిన బియ్యం ధరలు

హైదరాబాద్, జూలై 15, తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేట్లు అమాతం దిగి వచ్చాయి. గతంలో క్వింటా రూ. 5-6 వేల మధ్య పలికిన ధరలు, ప్రస్తుతం భారీగా తగ్గాయి. క్వింటా సన్నబియ్యం రూ.4- 4,500 వేల మధ్య దొరుకుతున్నాయి. సన్న వడ్లకు సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, మూడు నెలల రేషన్ కింద సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ సన్న వడ్లపై రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్న వడ్ల సాగు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయింది. దీంతో ధాన్యం దిగుబడి భారీగా పెరిగి, సప్లై కూడా పెరిగింది. ఇది ధరలపై ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా గత నెలలో మూడు నెలలకు సంబంధించి 4.73 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ భారీ పంపిణీ కారణంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం డిమాండ్ గణనీయంగా తగ్గింది. దానికి తోడు తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్న బియ్యం ఆర్డర్లు తగ్గడం కూడా ధరల పతనానికి మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కాగా, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఱలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయాయి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్ఎన్ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్వింటాల్ రూ.1,000 వరకు తగ్గాయి. తగ్గిన ధరలు మధ్యతరగతి వినియోగదారులకు ఎంతో ఊరట కలిగిస్తున్నాయి. రేషన్ కార్డులు లేని సుమారు 30 లక్షల కుటుంబాలకు, నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం ఉండగా.. వారికి ఈ ధరల తగ్గుదల లాభదాయకంగా మారింది. అయితే, బహిరంగ మార్కెట్‌లోని బియ్యం వ్యాపారులకు గిరాకీ 20 శాతానికి పైగా పడిపోయింది. హైదరాబాద్ నగరంలోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు భారీగా తగ్గాయని, కొన్ని ప్రాంతాల్లో బోనీ కూడా లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో నెలకు 250 క్వింటాళ్ల బియ్యం అమ్మిన షాపులు ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి నెలకొందని రామంతపూర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.

# సొంత జిల్లాకు మంత్రి దూరం

## పాపం ..వివేక్

అదిలాబాద్, జూలై 15, రాష్ట్ర మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లిరావచ్చు.. కానీ, ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. కాదు.. కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు. మంత్రి మా నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో మంత్రి అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్‌స్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లో, పైగా సొంత జిల్లాలోనే తలనొప్పులు తప్పడం లేదు. ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్ స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయన వచ్చీ రావడంతోనే తనకు, తన అన్న వినోద్ కు టిక్కెట్టు సాధించుకున్నారు. అంతేకాకుండా, తన కొడుకు వంశీకి సైతం పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు సాధించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తండ్రీకొడుకు గెలుపొందారు. ఇదంతా ఒక్కెత్తు కాగా, మరో బంపర్ ఆఫర్ కొట్టేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశపెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తాను ఎన్నో ఏండ్లుగా పార్టీని పట్టుకుని ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఆయన పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నానని, తనపై ఎన్నో కేసులు కూడా నమోదు అయినా, వాటన్నింటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశానని ప్రేంసాగర్ రావ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్ సాగర్ రావ్ కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచించిదో ఏమో కానీ... ప్రేమ్ సాగర్ రావ్ ను కాదని వివేక్ కు మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో అటు ప్రేం సాగర్ రావ్, ఆయన అనుచరవర్గం ఇప్పుడు వివేక్ అంటే మండి పడుతున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా కష్టపడి పార్టీని కాపాడుకుంటూ వస్తే కేసులకు భయపడకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వివేక్ ను మంత్రి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి మంత్రి పదవి గురించి నిలదీశారు. పార్టీ కోసం కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావించింది కానీ ఆ ఆఫర్ ను ప్రేమ్ సాగర్ రావ్ తిరస్కరించారు. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆయనను కలిసి బుజ్జగించి.. మరో మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్ సాగర్ రావ్ అనుచరులు తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవి గద్దలా తన్నుకుపోయిన గడ్డం వివేక్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో తన కొడుకు వంశీకృష్ణను గెలిపిస్తే ప్రేంసాగర్ రావ్ మంత్రి పదవికి తాను అడ్డురానని చెప్పిన వివేక్.. తీరా మంత్రి కావడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రేంసాగర్ రావ్ ఆయన అనుచరవర్గం తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్ కే అల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ మంత్రి మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ సైతం నా నియోజకవర్గంలో నేనే రాజు.. నేనే మంత్రి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి న్యాయం చేసేలా తాను ముందుంటానన్నారు. దీంతో మంత్రి వివేక్ సైతం ఆయన నియోజకవర్గంలో ఎందుకైనా మంచిదని, ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో అడుగుపెట్టకుండా మంత్రి వివేక్ సైతం జాగ్రత్త పడుతున్నారు. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సైతం ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో తన నివాసానికి వెళ్ళి హైదరాబాద్ కు వెళ్ళిపోయారు. ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరుల హెచ్చరికల వల్ల.. పార్టీ పెద్దలను సైతం నొప్పించడం ఇష్టంలేక మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గానికి రావడం లేదు. తన నియోజకవర్గ అభివృద్ధి ఆగకుండా చూసుకుంటున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరులు మంత్రిని మాత్రం నియోజకవర్గంలో అడుగుపెట్టనిచ్చేది లేదని భీష్మించుకున్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహా ముగ్గురు మంత్రులు జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి.. మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి సహా, ముగ్గురు మంత్రులు తన సొంత జిల్లాకు వచ్చినప్పటికీ ఈ కార్యక్రమానికి సైతం మంత్రి వివేక్ హాజరుకాలేదు. ఇదే సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటూ మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటే వివేక్ వెంకటస్వామి మాత్రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మరో మంత్రి వర్గ విస్తరణలో ప్రేమ్ సాగర్ రావ్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా...? మరి రానున్న రోజుల్లో మంత్రిగా వివేక్ ఎప్పుడైనా మంచిర్యాల నియోజకవర్గంలో అడుగు పెడతారా.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారా..? అంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి. ఈ విషయం ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్



ఆదిలాబాద్, జూలై 15, బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని. ఒక రాజకీయ పార్టీని పెట్టి దాన్ని నడపడం అనేది చాలా కష్టమైన విషయం. పార్టీ పెట్టాలంటే బలమైన సిద్ధాంతం, రాజకీయ వ్యూహం, రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వ శూన్యత, భారీగా నిధులు సేకరించడం, బలిష్టమైన క్యాడర్‌ను తయారు చేసుకోవడం – ఇవి ప్రస్తుత రాజకీయాల్లో సాధ్యమైన పనులు కావు. హిందుత్వ ఎజెండాతో పార్టీ పెట్టాలనుకున్నా, రాష్ట్రంలో ఇప్పటికే బీజేపీ ఆ స్థానంలో ఉండనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో చిన్న పార్టీలు మనుగడ సాధించే పరిస్థితుల్లో లేవు. ఇది రెండో ఆప్షన్‌గా తీసుకోవాలనుకున్నా, రాజాసింగ్ వంటి నేతకు చాలా కష్టమైన లక్ష్యంగా చెప్పుకోవచ్చు.బీజేపీలాగా హిందుత్వ సిద్ధాంతంతో నడుస్తున్న శివసేన వంటి జాతీయ పార్టీలో చేరడం మూడో ఆప్షన్. మహారాష్ట్ర పార్టీ అయినప్పటికీ హిందుత్వ వాదంతో ఉండి, బీజేపీకి దూరంగా ఉన్న పార్టీ కావడం వల్ల రాజాసింగ్ ఈ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు. తెలంగాణలో ఈ పార్టీ లేనప్పటికీ హిందుత్వ వాదంతో హైదరాబాద్ వంటి నగరంలో శివసేనను బలోపేతం చేసే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్రలో కూడా ముంబైలోనే శివసేన పార్టీ బలంగా ఉన్న చరిత్ర ఉంది. ఆ తర్వాత క్రమక్రమంగా మహారాష్ట్ర అంతటా వ్యాపించి బలమైన పార్టీగా శివసేన రూపొందింది. ఈ పార్టీలో చేరడం ద్వారా రాజాసింగ్ తన హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం లేకపోలేదు. రాజాసింగ్ వంటి నేతలు వస్తే శివసేన పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యే అవకాశం లేకపోలేదు.అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. అయితే గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న రాజకీయ నానుడి రాజాసింగ్ విషయంలో జరిగవచ్చు.రాజాసింగ్‌కు ఉన్న ఈ నాలుగు ఆప్షన్లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి ఆయన గోషామహల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తన సైద్ధాంతిక బలం, ఎమ్మెల్యేగా తనకున్న ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుని గోషామహల్‌లో బలమైన నేతగా ఉండటాన్నే రాజాసింగ్ తన ఆప్షన్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. లేదనుకుంటే సైద్ధాంతిక సామీప్యత ఉన్న శివసేన పార్టీలో చేరి గోషామహల్‌లో ఆ పార్టీ గుర్తు మీద పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

అంతేకాకుండా బీజేపీకి పోటీగా హిందుత్వ ఎజెండాను తీసుకెళ్లే శివసేనకు తెలంగాణలో రాజాసింగే నాయకత్వం వహించే అవకాశం ఉంటుంది. ఇక మిగిలిన రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ అమలు చేసే అవకాశాలు చాలా తక్కువ. పార్టీ పెట్టి నడిపించడం అంత తేలిక కాదు. అదే రీతిలో బీజేపీ నుండి విభేదించి మళ్లీ ఆ పార్టీలో చేరే అవకాశాలు తక్కువ. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు రాజకీయాల్లో చివరి రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ తీసుకోరని మాత్రం చెప్పలేం. కానీ ఆ అవకాశాలు ప్రస్తుత పరిస్థితిని బట్టి తక్కువనే చెప్పాలి.

# ఆ ఎనిమిది సంగతి అంతేనా 45కు చేరిన మృతులు

మెదక్ జూలై 15, సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో మృతుల సంఖ్య నలభై ఐదుకు చేరింది. చికిత్స పొందుతున్న వారు ఇంకా మరణిస్తూనే ఉన్నారు. గత నెల 30వ తేదీన సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదం జరిగింది. సహాయక చర్యలు పూర్తిగా నిలిపివేశారు. కర్మాగారాన్ని కూడా మూడు నెలల పాటు మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. అయితే ఎనిమిది మంది కార్మికుల జాడ మాత్రం ఇంత వరకూ దొరకలేదు. ప్రమాదం జరిగి దాదాపు పదిహేను రోజులు దాటుతున్నప్పటికీ ప్రమాదం సమయంలో కంపెనీలో పనిచేస్తున్న ఎనిమిది మంది దొరకకపోవడంతో వారు కుటుంబ సభ్యులు కూడా ఆశలు వదులుకుని వారి సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. జాడ తెలియని ఆ ఎనిమిది మంది కాలి బూడిదయిపోయి ఉంటారని, అందుకే కనీసం శరీరభాగాలు కూడా దొరకడం లేదని అధికారులు చెబుతున్నారు. తప్పిపోయిన వారిని రాహుల్, రవి, వెంకటేష్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీలుగా గుర్తించారు. కానీ చివరి చూపు కూడా దక్కకుండా, కనీసం వారి అస్థికలను కూడా నిమజ్జనం చేయడానికి లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పది హేను రోజులు దాటుతుండటంతో సహాయక కార్యక్రమాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. ఏదైనా సమాచారం అందితే తాము మళ్లీ పిలుస్తామని ఎనిమిది మంది కి సంబంధించిన కుటుంబ సభ్యులను వారి స్వస్థలాలకు పంపించి వేశారు. మళ్లీ లక్షకు చేరువలో బంగారం మరొకరు మరణించడంతో... కాగా పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరొక కార్మికుడు మరణించాడు. పశ్చిమబెంగాల్ కు చెందిన తరపాదుతుడు అనే కార్మికుడు మదీనాగూడలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో మరణించిన వారి సంఖ్య నలభై ఐదుకు చేరింది. అక్కడ లభించిన మానవ శరీర భాగాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం పంపినా అందులో కూడా తేలలేదు. దాదాపు 70 వరకూ నమూనాలను సేకరించి పంపారు. ఈ మొత్తం వ్యవహారంపై ఆచూకీ దొరకని మృతుల కుటుంబ సభ్యుల వాదన మరోలా ఉంది. మృతదేహాల వెలికితీతలో మొదటి నుంచి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. సాధ్యమైనంత వేగంగా శిథిలాల తొలగింపు చేయాల్సి ఉండగా, నెమ్మదిగా తొలగింపు ప్రక్రియ జరగడంతో మృతదేహాల గుర్తింపు కష్టమవ్వడంతోపాటు, మాంసపు ముద్దలుగా విడిపోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది రోజులైనా ఆచూకీ లభించకపోవడంతో ఇప్పుడు మావల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో మృతుల ఆచూకీ లభించలేదని సర్టిఫికేట్ ఇవ్వమని వారి కుటుంబ సభ్యులు అడిగినా పట్టించుకోవడంలేదు. మేము నిర్ధారించము, మూడు నెలల తరువాత రండి అప్పుడు చూద్దామంటూ తేల్చిచెప్పడం దిక్కుతోచని స్థితిలో ఆచూకీ దొరకని 8 మందికి చెందిన కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వెనుదిరిగి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. సిగాచీ యాజమాన్యం ఘటనా స్థలానికి చేరుకోలేదు. డబ్బుతో ఏదైనా సాధ్యమే అన్నట్లుగా యాజమాన్యం తీరు కనిపిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిహారం ప్రకటించాం. మృతదేహాల కోసం ఆలోచించాల్సిన పనేలేదు అన్నట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఐదు నెలల క్రితమే పెళ్లైన ఉప్పల్ కు చెందిన అఖిల్ ఫ్యాక్టరీలోకి వచ్చినట్లు భార్యకు మెసేజ్ పెట్టిన పదినిమిషాల్లోనే బ్లాస్ట్ జరిగింది. తండ్రికి ఏకైక ఆధారంగా ఉన్న జస్టిన్ ఇక తిరిగి రాడని తెలిసిన తండ్రి దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నాడు. శ్రీకాకుళం నుంచి ఉపాధి కోసం వచ్చిన వెంకటేష్ పరిస్థితి మరింత దయనీయం. తండ్రిని కడతేర్చి రెప్పలా కాపాడుకునే వెంకటేష్ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడనే వార్త టీవీలో చూసి నిర్ఘాంతపోయారు. సిగాచీ వద్దకు వచ్చిన తండ్రి, కాళ్లరిగేలా తిరిగి , బిడ్డకోసం చూసిన ఎదురు చూపులు ఇంకా సిగాచీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తునే ఉన్నాయి. నా బిడ్డ ఎముకలైనా ఇవ్వండయ్యా అని వేడుకున్నా ఆలకించేవారు లేరు.కాగా నలుగురు సభ్యులతో పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక సమర్పించడానికి ఇంకా పదిహేను రోజులు మాత్రమే సమయం ఉంది. మరి కమిటీ నివేదికలో ప్రమాదానికి గల కారణం తెలుస్తుందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

## శానిటేషన్ సంగతి అంతేనా

కరీంనగర్, జూలై 15, కరీంనగర్ నగరపాలక సంస్థ దిన దినం విస్తరిస్తుండగా పారిశుద్ధ్య సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. శివారు గ్రామాలు విలీనం కావడంతో గతంలో ఉన్న 60 డివిజన్లు 66 గా మారాయి. ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కీలకమైన పారిశుద్ధ్య వి భాగం ఒక జెట్ సోర్టింగ్ అధికారి చేతిలో ఉంది. ఒకప్పుడు పారిశుద్ధ్య విభాగంలో అవార్డులు అందుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ నేడు అస్తవ్యస్తంగా మారింది.నగరపాలక సంస్థ పరిధిలో 92 మంది ఉద్యోగులు పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తుండగా 1100 మంది వరకు జెట్ సో ర్టింగ్ కింద పనిచేస్తున్నారు. ప్రతి డివిజన్ ఒక జవాను, జవాను కింద 11 నుంచి 15 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. జవాన్లపైన సానిటరీ ఇన్స్పెక్టర్లు పని చేస్తున్నారు. అయితే ఒకరిపై ఒకరి నియంత్రణ కొరవడడంతో పారిశుద్ధ్య విభాగం అస్త వ్యస్తంగా మారి నగరంలో పారిశుద్ధ్యం పడకేసింది. మొన్నటి వరకు పాలకవర్గం ఉండగా ఆయా డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు తమ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నించేవా రు.ఇప్పుడు డివిజన్ల వారీగా ని యమించిన అధికారులు ఇతర వి భాగాలకు చెందినవారు కావడం, వారు త మ తమ శాఖల్లో తలమునకలై ఉంటుండడంతో డివిజన్లలో పారిశుద్ధ్య పనులు పర్య వేక్షించేవారు కరువయ్యారు. జవాన్లు ఉద యం 7 గంటల నుంచి కార్మికులు పని దిగే వరకు నాలుగు పర్యాయాలు అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ అటెండెన్స్ విధానానికి జవాన్లు స్వస్తి పలికి కొన్ని చోట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పారిశు ధ్య ఆటో నిర్వాహకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుకున్నాయి.కార్మి కులు ఇదేమని అడిగితే ఉద్యోగాల నుండి తీసివేస్తూ భయ భ్రాంతులను సృష్టిస్తున్నారు. నె ల రోజుల క్రితం ముగ్గురు కార్మికులను తొలగించగా బీఆర్టీయూ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మీరు ఆందోళన చేస్తున్నా రు కనుక మిమ్మలను తీసుకోమని అధికారులు హెచ్చరిస్తుండడంతో కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు.గతం లో సానిటేషన్ విభాగం ఆ శాఖ పరిధి అధికారుల చేతిలో ఉండేది. గత కమిషనర్ జెట్ సోర్టింగ్ విభాగానికి చెందిన ఒక అధికారికి అప్పజెప్పి ఫుల్ పవర్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన కిందే సానిటేషన్ విభాగం ఉంది. డీజిల్ కూపన్ల జారీ నుండి పారిశుద్ధ్య విభాగాన్ని ఆయనే పర్యవేక్షిస్తుంటారు. కొందరు జవాన్లు డబ్బులు వసూలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆ అధికారిని తప్పుదోవ పట్టిస్తుండడంతో పారిశుద్ధ్యం పడకేసింది.

పారిశుద్ధ్య విభాగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు ఎన్విరాన్మెంట్ ఏఈ స్వామిదే బాధ్యత. తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుని ఈ విభాగాన్ని చక్కదిద్దాలి. పారిశుద్ధ్య విభాగంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి తొలగించినవారిని విధుల్లోకి తీసుకోకుంటే సమ్మెబాట పట్టవలసి ఉంటుంది.

# జేఎన్టీయూలో 60 లక్షల ప్యాకేజీ

అనంతపురం, జూలై 15, హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ)లో బీటెక్ చివరి ఏడాది చదువుతోన్న విద్యార్థి జాక్ పాట్ కొట్టాడు. అతడికి రూ.60 లక్షల ప్యాకేజీతో అద్భుతమైన ఆఫర్ వచ్చింది. ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ అతడికి నెలకు రూ.2 లక్షల ఉపకార వేతనంతో పాటు, అదనంగా రూ.60 లక్షల వేతన ప్యాకేజీని ఆఫర్ చేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువకుడు తన ప్రతిభతో ఈ ఘనత సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ అండ్ ఫైనాన్షియల్ ట్రేడింగ్ కంపెనీ 'డీఈ షా' క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఒక్క ఉద్యోగం కోసం కంప్యూటర్ సైన్స్, ఏఐఎంఎల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. అనేక పరీక్షల తరువాత, ఖమ్మంకి చెందిన విద్యార్థి 'షేక్ సోహెల్' ఫైనల్ ఇంటర్వ్యూలో విజేతగా నిలిచాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో చదివే విద్యార్థులకే కంపెనీలు అధిక ప్యాకేజీలు ఆఫర్లు చేస్తున్న సంగతి తెలిసిందేకనుక ఎంత పరిజ్ఞానం ఉందనే దానికంటే, సమస్యను పరిష్కరించిన విధానం డీఈ షా కంపెనీ ప్రతినిధులను ఆకట్టుకుందని సోహెల్ తెలిపాడు. 'ఇచ్చిన 30 నిమిషాల్లోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకున్నాను' అని సోహెల్ చెప్పాడు. ఉన్నత చదువులతో మంచి ఉద్యోగం సాధించాలనే తన కలకు రెక్కలు ఇచ్చి.. ఎగిరేలా స్ఫూర్తినిచ్చింది హైదరాబాదే అని సోహెల్ ఆనందం వ్యక్తం చేశాడు. ఖమ్మం జిల్లాకు చెందిన సోహెల్.. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కుటుంబం నుంచి వచ్చాడు. ఆరేళ్ల క్రితం తన తండ్రి జబీమియా అనారోగ్యంతో చనిపోయాడని.. అప్పటి నుంచి తల్లి చాన్‌బాను అన్నీ తానై చూసుకుందని చెప్పాడు. తన విజయానికి ఆమె మద్దతు ఎంతో ఉందని సోహెల్ తెలిపాడు. సోహెల్ ప్రస్తుతం బీటెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) చివరి ఏడాది చదువుతున్నాడు. భారీ ప్యాకేజీతో ఉద్యోగం పొందిన సోహెల్‌కు జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఐఐటీ బాంబే విద్యార్థులకు భారీ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తుంటాయి.కాగా, గతేడాది కూడా జేఎన్‌టీయూకు చెందిన విద్యార్థినికి డీఈ షా రూ.52 లక్షల ప్యాకేజీ ఆఫర్ చేసింది. గత ఫిబ్రవరిలో ఒక్క ఉద్యోగం కోసం డీఈ షా క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించగా.. వంద మందికిపైగా హాజరయ్యారు. వీరిలో చల్లా సాయికృతి అనే అమ్మాయిని గోల్డెన్ ఆఫర్ వరించింది. మూడు రౌండ్ల అనంతరం సాయికృతిని ఎంపిక చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆమె.. అక్క స్ఫూర్తితో సాఫ్ట్‌వేర్ రంగంలోకి వెళ్లాలని నిర్ణయించుకుంది.

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ

వరంగల్, జూలై 15, కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళి తాజాగా.. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురు రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు.

# పోరాడేరు – సాధించుకున్నారు

### నిర్బంధాలను ఎదిరించారు – ఐక్యంగా పోరాడారు
### భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకున్న కర్ణాటక ప్రభుత్వం
### పోరాడి సాధించుకున్న ప్రజలకు జై జై లు
### ఈ స్ఫూర్తి తో మరిన్ని ఉద్యమాలు
### ఒక గొప్ప ప్రజాపోరాటానికి గెలుపు
### – వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

న్యూఢిల్లీ, జూలై 15: కర్ణాటకలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు,గ్రామీణ పేద ప్రజల ఐక్య పోరాటానికి విజయము లభించింది. మూడేళ్లకు పైగా సాగిన ప్రజా ఉద్యమం చివరికి ప్రభుత్వాన్ని తలవంచేలా చేసింది. భాజపా నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం విమాన పరికరాల అభివృద్ధి పేరుతో 1,777 ఎకరాల భూమిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టటానికి నోటిఫికేషన్ ఇచ్చింది. బెంగుళూరు కు సమీపం లో ఉన్న ఈ భూములకు వేల కోట్ల రూపాయల విలువ ఉంది. ఈ పేరుతో కంపెనీలతో మిలాఖత్ అయి భూములు కబ్జా చేయటానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసింది. 3 % ఎమ్మటీం % అప్పుడే ప్రజలు తిరుగుబాటు చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉద్యమానికి మద్దతు పలికారు. అధికారం లోకి వస్తే నోటిఫికేషన్ రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. కానీ అధికారం చేపట్టాక కుంటిసాకులు చెబుతూ వచ్చారు. తిరిగి ప్రజలు ఉద్యమమ్ ఉధృతం చేశారు. అనివార్యంగా సిద్దరామయ్య ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. భూసేకరణ కోసం నిర్ణయించబడిన 1,777 ఎకరాల సస్యశ్యామల భూములను కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా డీనోటిఫై చేసింది. దీనిపై అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (%ాూశాఔాబ%) హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తోంది.

బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని చన్నరాయపట్టణ తాలూకాలోని 13 గ్రామాల ప్రజలు 'సంయుక్త హోరాట కర్ణాటక' పిలుపుతో ఐక్యంగా పోరాడారు. ఈ పోరాటానికి కర్ణాటక ప్రదేశ్ రైతు సంఘం (%భాశా%), అఖిల భారత రైతు సంఘం ఏఐకెఎస్, అఖిల భారత వ్యవసాయ కార్మిక %ాూఖుఋ%,సీఐటీయూ (%జుఋ%) తదితర ప్రజా సంఘాలు మద్దతు ఇచ్చాయి. దళిత ,గిరిజన, వివిధ సామాజిక సంఘాలు , అనేక రంగాలకు సంబంధించిన వారు కూడా ఇందులో భాగస్వాములు అయ్యారు. ఈ ఐక్యతే ఉద్యమాన్ని విజయవంతం చేసిందని సాధారణమైన విజయం కాదు. ఇది కార్పొరేట్ దోపిడీ కి వ్యతిరేకంగా, ప్రజల భూముల కోసం, జీవనాధారాలకు వ్యతిరేకంగా జరుపుకున్న నిజమైన ప్రజాపోరాట విజయమని %ాూశాఔాబ% ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. వెంకట్ పేర్కొన్నారు. జూన్ 26న శాంతియుత ఆందోళనపై పోలీసుల దాడి జరిగిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలు, రచయితలు, కళాకారులు, పౌర సమాజం ఉద్యమంతో ఐక్యం పడ్డారు. చివరకు ప్రజల ఆందోళనతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చర్చలకు సిద్ధమై, భూసేకరణ ప్రక్రియను నిలిపివేసి, భూముల డీనోటిఫికేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విజయం దేశవ్యాప్తంగా ఉన్న రైతు ఉద్యమాలకు, వ్యవసాయ కార్మికుల పోరాటాలకు స్ఫూర్తి అందించగలదు. చన్నరాయపట్టణ ప్రజలు చూపిన ధైర్యం, ఐక్యత, అద్భుతమైన ప్రతిఘటన ఇవన్నీ భూసేకరణ పేరుతో జరిగే అన్యాయాలకు గట్టి గుణపాఠం చెబుతున్నాయి."మనం ఐక్యంగా ఉంటే, అధికారాన్ని కూడా నిలిపేస్తాం భూమాఫియాను ఎదుర్కొంటాం" అని ఉద్యమ సందర్భంగా జరిగిన సభలో కామ్రేడ్ బి. వెంకట్ ఫ్రీడమ్ పార్క్ సభలో ప్రకటించారు. పోలీసులు అక్రమ అరెస్టులు జరిగిన వెంటనే ఆయన బెంగుళూరు వెళ్లి ఆ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారు.

# విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్. బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున వేములవాడ రూరల్ మండలంలోని పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ, జడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక భవన నిర్మాణానికి పునాది ఎంత ముఖ్యమో విద్యార్థులు ఉన్నత చదువులకు పాఠశాల విద్య అనేది అంతే ముఖ్యమని, పాఠశాల విద్య అనే పునాది బలంగా ఉన్నట్లయితే ఉన్నత చదువులు సులభంగా చదివే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు ఇప్పటినుండి క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవాటు చేసుకున్నట్లయితే తప్పక తమ లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** భార్యను వేధించిన కేసులో భర్త కంది రమేష్ కు సిరిసిల్ల రెండవ అదనపు మెజిస్ట్రేట్ గడ్డం మేఘన మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

తంగళ్ళపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కంది పద్మ కి బద్దెనపల్లి గ్రామానికి చెందిన కంది రమేష్ తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు సంతానం కలరు. రమేష్ మద్యం కు బానిసై పద్మను, పిల్లలను నిత్యం వేధించేవాడు. ఈ క్రమంలో 2017 వ సంవత్సరం జూలై 4వ తేదీన రమేష్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యను డబ్బులు ఇవ్వాలంటూ వేధించాడు దానికి ఆమె అంగీకరించకపోవడంతో ఆమెను తీవ్రంగా కొట్టగా అడ్డు వచ్చిన పద్మ తల్లిని కూడా కొట్టాడు. పద్మ ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రమేష్ ను రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. క్లాసిక్యాషన్ తరపున పబ్లిక్ పాసిక్యూటర్ పెద్దివిక్రాంత్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ శ్రీకాంత్ సాక్ష్యం కోర్టులో ప్రవేశపెట్టగా, సాక్షాదారాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ మేఘన నిందితుడు రమేష్ కి మూడు సంవత్సరాల శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

# లెర్న్... అన్ లెర్న్... రీ లెర్న్...

## ప్రస్తుత పరిస్థితుల్లో సక్సెస్ కు మంత్రం ఇదే
## డిగ్రీలు కాదు... స్కిల్స్ అవసరం
## స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి
## ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి... ఆందోళన వద్దు
## విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం

'ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వరిస్తుంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్' అనేది ఇప్పుడు సక్సెస్ కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని



తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "మన అమెరికన్ తెలుగు సంఘం(మాట) – టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్" సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

'ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది' అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్లు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చింది' అని చెప్పారు. 'చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి' అని సూచించారు. 'లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది' అని వివరించారు. 'సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి' అని సూచించారు. మాట చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కళ్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు బ్యాగ్, పుస్తకాలు పంపిణి చేసిన మెట్టు సాయికుమార్









**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు గోషామహల్ నియోజకవర్గం గంఫౌండ్రి డివిజన్ జలారం మందిరం బడీచౌడ్ ప్రాంతంలో ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ సేవా సంస్థ కార్యాలయమును మెట్టు సాయికుమార్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రారంభించిన అనంతరం స్థానిక బడి పిల్లలకు బ్యాగ్, పుస్తకాలు పంపిణి చేసి ఫౌండేషన్ చైర్మన్ గోపి యాదవ్ చేస్తున్న సామజిక సేవలను కొనియాడుతూ నావంతు సహకారం అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం సతీష్ గౌడ్ కన్వినర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్, నర్సింగ్ రావు నేత టీపీసీసీ చేనేత విభాగం కార్యదర్శి, చేతనే ఖైరతాబాద్ జిల్లా యూవజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, ఇఫతేఖర్ ఖైరతాబాద్ జిల్లా ప్రెసిడెంట్ సేవాదళ్, సుభాష్ జాంబాగ్ ప్రెసిడెంట్, వినోద్ కుమార్, రాధా క్రిష్ణ, ఆరిఫ్ ఖాన్, మరియు స్థానిక ప్రజలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# అంతరిక్షం నుంచి క్షేమంగా భూమిపైకి చేరుకున్నశుభాంశు శుక్లా



వాషింగ్టన్, జులై 15 : అంతరిక్షం నుంచి శుభాంశు శుక్లా క్షేమంగా భూమిపైకి చేరుకున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియా సముద్ర తీరంలో యాక్సియం 4 ల్యాండింగ్ సురక్షితంగా ల్యాండ్ అయింది. 18 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపిన శుభాంశు శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం భూమిపైకి సురక్షితంగా దిగింది. యాక్సియం 4 మిషన్‌లో మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి శుభాంశు అంతరిక్షంలోని వెళ్లిన సంగతి తెలిసిందే. మనవాళ్లి కోసం ఈ బృందం అనేక ప్రయోగాలను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక వారం రోజుల పాటు వీరిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచనున్నారు.రెండు వారాల పాటు సాగిన ఈ యాత్రలో 230 సూర్యోదయాలను శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం చూసింది. అలాగే సుమారు కోటి కిలోమీటర్ల మేర ప్రయాణించింది. భూమికి 250 మైళ్ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న ఈ బృందం వివిధ రకాల ప్రయోగాలు.. బయో మెడికల్ సైన్స్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, న్యూరోసైన్స్, వ్యవసాయం, స్పేస్ టెక్నాలజీ రంగాల్లో ఈ ప్రయోగాలు నిర్వహించింది. రెండు వారాల పాటు భూమి చుట్టు దాదాపు 230 సార్లు ప్రదక్షిణలు ఈ బృందం చేసింది. ఈ లెక్కన 96.5 లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణం సాగించింది.జూన్ 25వ తేదీన ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ యుజాన్‌స్కీ విష్నేవ్‌స్కీ, టైబోర్ కపుతో కలిసి శుభాంశు శుక్లా.. యాక్సియం- 4 మిషన్‌లో భాగంగా స్పేస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమైన సంగతి తెలిసిందే. ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్‌లో ఉన్న లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. అయితే తొలుత ఈ అంతరిక్ష యాత్ర పలు మార్లు వాయిదా పడుతూ వస్తోంది. చివరకు జూన్ 25వ తేదీన యాక్సియం 4 మిషన్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పయనమైంది.

# రూ.4000 కోట్లతో 'రామాయణ' సినిమా నిర్మాణం
## 2026 దీపావళికి తొలి భాగం విడుదల

న్యూ డిల్లీ జూలై 15 : నితీశ్ తివారి దర్శకత్వంలో 'రామాయణ' సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే ఈ సినిమాను పరిచయం చేస్తూ.. విడుదల చేసిన వీడియకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ వీడియోతో సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి. అయితే ఈ సినిమా బడ్జెట్ గురించి చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ఒకసారి రూ.835 కోట్లతో ఈ సినిమా నిర్మిస్తున్నారని ఓ టాక్ వచ్చింది. మరోసారి మొదటి భాగం రూ.900 కోట్లతో, రెండో భాగం రూ.700 కోట్లతో నిర్మిస్తున్నారని రూమర్స్ పుట్టుకొచ్చాయి. అయితే వీటన్నిటికీ నిర్మాత నమిత్ మల్హోత్రా ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆయన రామాయణ బడ్జెట్ ఎంతో చెప్పేశారు.ఏకంగా రూ.4000 కోట్లతో ఈ సినిమాను నిర్మిస్తున్నారని నమిత్ పేర్కొన్నారు. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో ఏ భారతీయ సినిమా రాలేదని.. ఈ సినిమాతో చరిత్ర సృష్టిస్తామని అన్నారు. సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నామని.. ఎవరి దగ్గర డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఏడు సంవత్సరాల క్రితమే ఈ సినిమా పనులు ప్రారంభించామని.. ప్రారంభించిన కొత్తలో తనను అంతా పిచ్చివాడని అనుకున్నారని తెలిపారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదని పేర్కొన్నారు. ప్రపంచమంతా ఈ సినిమాను చూడాలనే ఉద్దేశ్యంతోనే ఏకంగా రూ.4 వేల కోట్లతో ఈ సినిమాను రూపొందిస్తున్నామన్నారు.హాలీవుడ్ చిత్రాల కంటే ఈ సినిమా బడ్జెట్ తక్కువే అని.. తరాలు మారినా యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ ఓ గొప్ప ఇతిహాసమని తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్న చూపు చూస్తోందని.. ఈ సినిమాతో ప్రపంచమంతా భారత్‌పైపు చూస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణుడి పాత్రలో కన్నడ స్టార్ యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ కనిపించనున్నారు. కైకేయి పాత్రలో లారా దత్తా, శూర్పణఖ పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ సినిమా తొలి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 15 :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమా సాగర్ రావు, తహశిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి లబ్దిదారులకు రేషన్కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు లేకుండా అర్హత కలిగిన వారు మీ-సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని,వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి సంబంధించిన రేషన్కార్డులో ఉన్న వారు ప్రత్యేక కార్డు కావాలనుకుంటే ముందుగా తమ వివరాలను పాత కార్డులో తొలగించుకొని నూతన రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.డిసెంబర్-2024లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కొరకు తీసుకున్న వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగిందని, జనవరి 26, 2025 నుండి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి నూతన రేషన్ కార్డు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఇందులో దాదాపు 21 వేల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 9 వేల రేషన్ కార్డులను సర్దుబాటు చేసి 3 వేల దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందని, సంబంధిత అభ్యర్థులకు సమాచారం అందించడం జరిగిందని,జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 2 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 1 వేయి 538 నూతన రేషన్కార్డులు అందించడంతో పాటు 2 వేల 84 మందిని రేషన్ కార్డులో చేర్పించి సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ సిబ్బంది విచారణ కొరకు వస్తారని, వివరాల సేకరణ అనంతరం అర్హులకు రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. 3 నెలలు జూన్,జులై, ఆగస్టు నెలలకు సంబంధించి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డు దారులకు సన్నబియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరిగిందని,ఇంకా మూడు విడతలు ఉన్నాయని, పి.వి.టి.జి.ట్రాన్సెజెండర్లు, ఎస్.టి. అందరికీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని, లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్లను నిబంధనలకు లోబడి త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం ఉండి అర్హత గల వారు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత పంపిణీ,500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు రేషన్ కార్డులు, విద్యుత్ బిల్లు తీసుకువచ్చిన ఈ-పాస్ ద్వారా అనుసంధానం చేసినట్లయితే పథకం అమలు అవుతుంని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమానికి రావచ్చని,ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలో గ్యాస్ రాయితీ జమ చేయడం జరుగుతుందని,అర్హత కలిగి రాయితీ పొందని వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ


# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 15 :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమా సాగర్ రావు, తహశిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి లబ్దిదారులకు రేషన్కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు లేకుండా అర్హత కలిగిన వారు మీ-సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని,వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి సంబంధించిన రేషన్కార్డులో ఉన్న వారు ప్రత్యేక కార్డు కావాలనుకుంటే ముందుగా తమ వివరాలను పాత కార్డులో తొలగించుకొని నూతన రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.డిసెంబర్-2024లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కొరకు తీసుకున్న వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగిందని, జనవరి 26, 2025 నుండి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి నూతన రేషన్ కార్డు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఇందులో దాదాపు 21 వేల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 9 వేల రేషన్ కార్డులను సర్దుబాటు చేసి 3 వేల దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందని,సంబంధిత అభ్యర్థులకు సమాచారం అందించడం జరిగిందని,జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 2 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 1 వేయి 538 నూతన రేషన్ కార్డులు అందించడంతో పాటు 2 వేల 84 మందిని రేషన్ కార్డులో చేర్పించి సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ సిబ్బంది విచారణ కొరకు వస్తారని, వివరాల సేకరణ అనంతరం అర్హులకు రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. 3 నెలలు జూన్,జులై, ఆగస్టు నెలలకు సంబంధించి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డు దారులకు సన్నబియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరిగిందని,ఇంకా మూడు విడతలు ఉన్నాయని, పి.వి.టి.జి.ట్రాన్సెజెండర్లు, ఎస్.టి. అందరికీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని, లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్లను నిబంధనలకు లోబడి త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం ఉండి అర్హత గల వారు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత పంపిణీ,500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు రేషన్ కార్డులు, విద్యుత్ బిల్లు తీసుకువచ్చిన ఈ-పాస్ ద్వారా అనుసంధానం చేసినట్లయితే పథకం అమలు అవుతుంని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమానికి రావచ్చని,ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలో గ్యాస్ రాయితీ జమ చేయడం జరుగుతుందని,అర్హత కలిగి రాయితీ పొందని వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి :: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్

### సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు సైకిల్ పంపిణీ చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై -15 : (ప్రజాబలం ప్రతినిధి)**విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ మాట్లాడుతూ, విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు.విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు.నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు.విద్యార్థులు పట్టదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. చిన్నతనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్దులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డు పై జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఎస్.ఆర్. ట్రస్ట్ తరపున విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఎటువంటి కెరియర్ ఆప్షన్స్ ఉంటాయో తెలుసుకునేందుకు వీలుగా



పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రక్త విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు.

ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, విద్యార్థులకు ఎంపీ మంచి సైకిల్స్ అందించారని, వర్షా కాలంలో రోడ్లు స్కిడ్ అధికంగా అవుతాయని, విద్యార్థులు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంబించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నిరీక్షణకు పరిష్కారం
## 33 మంది మత్స్యకారులకు పెద్ద చెరువులో సభ్యత్వం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 15 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని కన్సాన్ పల్లి , పెద్దాపూర్,గ్రామాల మధ్య విస్తరించి ఉన్న పెద్ద చెరువులో కన్సాన్ పల్లి, గ్రామంలోని మత్స్యకారులకు సభ్యత్వం కోసం గత 30 ఏళ్లుగా పోరాడుతున్నారు, ఏట్టకేలకు ప్రభుత్వం, కన్సాన్ పల్లి,గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘానికి చెందిన 33 మంది,సభ్యులకు పెద్దాపూర్ లో చేపలు పట్టేందుకు, అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది, రెండు రోజుల క్రితం కన్సాన్ పల్లి, మత్స్య సహకార సంఘానికి, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు జి,నర్సింలు, ఉత్తరువు కాపిని అందజేశారు, దీంతో గ్రామంలోని మత్స్యకారుల కుటుంబాలలో హర్షతి రేఖలు,వ్యక్తం అవుతున్నాయి, ఈ సందర్భంగా గ్రామంలో స్వీట్లు పంచుకున్నారు, మత్స్యకారుల, జిల్లా అధ్యక్షుడు నర్సింలు ను, సంఘ పెద్దలను శాలువాతో సత్కరించారు, పెద్దాపూర్, పెద్దచెరువులో చాపల విషయంలో రెండు గ్రామాల మధ్య గతంలో ఘర్షణ నెలకొనేది, కోర్టు కేసులు కూడా నమోదయ్యాయి, ఎట్టకేలకు కన్సన్ నృల్లి గ్రామస్తులకు పెద్దచెరువులో సభ్యత్వం లభించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, స్థానికంగా ఈ విషయమై చరిశాంశ నియమైంది, ఈ కార్యక్రమంలో కన్సన్పల్లి గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య, పూర్వా అధ్యక్షుడు అంజయ్య, రమేష్,కృష్ణ,దుర్గయ్య, సత్యయ్య,ఈశ్వర్, వెంకయ్య, సంగమేష్, సభ్యులు మైపాల్,మల్లేశం, మాణిక్యం, చంద్రయ్య, ప్రవీణ్, అంతయ్య, సదానందం,మానేయ, కిష్టయ్యతో, పలువురు సంబరాల్లో పాల్గొన్నారు....

# వేములవాడలో ప్రభుత్వ తీరులో కక్ష సాధింపు స్పష్టంగా కనిపిస్తుంది.

**బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ.**

**తిప్పాపూర్ లో గజానికి 8500 పరిహారమేనా.**

**ప్రజల కన్నీళ్లు గుర్తించని పాలన, ఎప్పటికీ నిలువదు అని వ్యాఖ్య.**



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ, మూల వాగు రెండవ వంతెన నిర్మాణాల్లో భాగంగా జరుగుతున్న కూల్చివేతలు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, ప్రభుత్వ తీరులో కక్ష సాధింపు స్పష్టంగా కనిపిస్తుందని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన అధికారం ఉంది కదా అని ప్రజలపై ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తే, ప్రజలు కఱ్ఱు కాల్చి వాత తప్పనిసరిగా పెడతారు అని తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు.

నోటీసులు లేకుండానే కూల్చివేతలు.

గత నెల 16వ తేదీన అనూహ్యంగా అధికారులు ప్రజలకు కనీసం గంట సమయం ఇవ్వకుండా రహదారిలోని నివాసాలు, దుకాణాలను కూల్చివేసిన ఘటనను గుర్తు చేశారు. నిర్వాసితులు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసేందుకు ప్రయత్నించిన, ఒక్కరోజు సమయం ఇవ్వకుండానే కూల్చివేతలు జరిపారని ఆరోపించారు.

పరిహారము లేదు – సమయం లేదు.

పరిహారం అందించకుండా, ప్రణాళికలే ప్రకటించకుండా, అర్ధరాత్రి జెసిబిలు తీసుకువచ్చి ఇండ్లు కూల్చడం ప్రజాస్వామ్యానికి మచ్చలుగా నిలుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు, రాచరిక పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిప్పాపూర్ లో గజానికి రూ. 8500 పరిహారమేనా.

తిప్పాపూర్ రహదారి విస్తరణలో కొందరికి గజానికి 8500 పరిహారం ఇచ్చే ప్రయత్నాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ పరిహారంతో ప్రజలు ఎలా జీవించగలరు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యేకు తెలియదా అని నిలదీశారు.

అభివృద్ధి పేరుతో విధ్వంసం.

మూలవాగు రెండవ వంతెన నిర్మాణం పేరుతో భూసేకరణలో అధికారుల తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులో వేములవాడ అభివృద్ధి దేవుడెరుగు, ప్రస్తుత పాలన కక్ష సాధింపు పరిపాలన మాత్రమే స్పష్టం చేశారు.

ప్రభుత్వం, ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన బాధ్యత.

నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, కోర్టులో చూపించడానికి భవనాలు కడుతున్నామంటూ దర్శానిక నివేదిక సమర్పించడం ప్రజలను మోసం చేయడమే, అసలు భవనాలు ఎక్కడ, ఎవరికి, ఎప్పుడు, దీనిపై స్పష్టత ఇవ్వకపోవడం దురుద్దేశం స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు.

ప్రజల కన్నీళ్లు గుర్తించని పాలన ఎప్పటికీ నిలబడదని, ప్రజా పాలన కొనసాగించాలా, లేక కక్ష సాధింపు చర్యలతో ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకోవాలన్నది ప్రభుత్వ నిర్ణయం అంటూ న్యాయమైన హక్కుల కోసం పోరాడతామని చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, వెంకట్ రెడ్డి, రామతీర్థపు రాజు, కరుణాకర్ రెడ్డి, క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, హరీష్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15 :** మహిళల సంక్షేమం,ఆర్థికి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పాతమంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్ల ఏర్పాట్లు,పెరటి కోళ్ళ పెంపకం,డైరీ ఫామ్ ఇతర వ్యాపార అవకాశాలు కల్పించడంతో పాటు పెట్రోల్ బంక్ ఏర్పాటును ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి మండలంలో మహిళలకు చేయూతనిస్తూ ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు,గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.



అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు,అదనపు గదులు ఇతర సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని,అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, ఆహాయం తయారీ సమయంలో తాజా కూరగాయలు,నిత్యావసర సరుకులు వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ...పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని బదిలీ చేయాలి

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 15:**మందమర్రి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న టీపీవో అధికారిని బదిలీ చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులు మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉండగా, ఆ రెండు రోజులు కూడా పట్టణ ప్రజలకు అందుబాటులో లేక సామాన్య ప్రజల పనులు ముందుకు సాగడం లేదన్నారు. టిపిఓ విధులకు సరిగా హాజరు కాకపోవడంతో మున్సిపాలిటీ ముగ్గురు టీపీబివోలను నూతనంగా నియమించారని వీరికి పని చెప్పే అధికారిని లేకపోవడంతో ఈ యొక్క అధికారులకు ఉచితంగా జీతాలు ఇస్తున్నారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారన్నారు. డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని మార్చి పూర్తిస్థాయి టి పి ఓ ను నియమించాలని పట్టణ ప్రజల తరఫున బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి పట్టణ నాయకులు ఎండి మతిన్ ఖాన్, ఎస్.కె రహీం బాబాలు పాల్గొన్నారు.

# లక్షెట్టీపేట లిటిల్ స్టార్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 15 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో ని లిటిల్ స్టార్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు.మంగవారంఈ కార్యక్రమంలో పాల్గొన్న న్న పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ...ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది ఒక సాంప్రదాయం, దీనికి అనేక ఆరోగ్య, సాంస్కృతిక కారణాలు ఉన్నాయి.ఆషాఢ మాసంలో వర్షాల కారణంగా చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంది, గోరింటాకు చర్మాన్ని చల్లబరుస్తుంది మరియు ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. అంతేకాకుండా,ఇది స్త్రీల సౌందర్యానికి కూడా ఉపయోగపడుతుంది.

ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

గోరింటాకులో ఉండే సహజ పదార్థాలు చర్మం పొడిబారకుండా కాపాడతాయి.కాబట్టి అందరూ ఆషాఢం లో గోరింటాకు పెట్టుకోవడం ఎంతో మంచిదని అన్నాడు.అనంతరం విద్యార్థులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మినుముల శ్రీనివాస్,మహమ్మద్ హమీద్,ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సన్మానం




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 15 (ప్రజాబలం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ సిరిసిల్ల డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభను సోమవారం నిర్వహించారు. జూన్ మాసంలో అత్యధిక ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనపర్చిన డ్రైవర్లు ఎం. నరసయ్య-321387.( ఆదా చేసిన డీజిల్ 76.26 లీటర్లు). బి. నర్సింగ్-318828( ఆదా చేసిన డిజిల్ 67.65 లీటర్లు) లను సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ. ప్రకాశ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకొని డీజిల్ ఆదా చేసి డిపో అభివృద్ధికి పాటుపడాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## :: చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 15: (ప్రజాబలం ప్రతినిధి)**భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు.మంగళవారం సిసిఏల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

ఫైల్



ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వోరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు .

ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపర్డెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# ఉద్యోగికి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం.

## పదవి విరమణ పొందిన ఎస్ఐలు షేక్ షాబుద్దీన్, కే.మల్లయ్య ఘనంగా సత్కరించి,వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 15(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/జూన్ 30న పదవి విరమణ పొందిన షేక్ షాబుద్దీన్, కే.మల్లయ్య ఎస్ఐ లను మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 30 నిర్వహించవలసిన ఈ వీడ్కోలు సమావేశం సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా ఈ రోజు నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు,షేక్ షాబుద్దీన్ (1983), కే.మల్లయ్య (1984) లో జిల్లా పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్స్ గా నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాదారణ విధులతో పాటు, క్రైమ్ డ్యూటీ లను నిర్వహించడం జరిగింది,ఎన్నో విపత్కర పరిస్థితులలో తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సర్వీస్ లో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతులు పొందడం జరిగింది అన్నారు,వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు,రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని,రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం వారి కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు,పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి,వర్టికల్ డిఎస్పీ శ్రీనివాస రావ్, ఆర్.ఐ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన... జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి (ప్రజబలం) జులై 15** :నిర్మాణం లో ఉన్న బట్టల దుకాణం లో లిఫ్ట్ కేబుల్ తెగిపోయి ప్రమాదానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ తో కలిసి పరామర్శించారు. సోమవారం ఆర్ సీ పురం మండలం బీరంగూడ కమన్ వద్ద నూతనంగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న బట్టల షోరూమ్లో పని చేయడానికి వెళ్లిన కార్మికులు లిఫ్ట్ లో సామర్థ్యానికి మించి జనంతో నిండటంతో కేబుల్ వైర్ తెగిపోయి లిఫ్ట్ మూడవ అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ లో కూలడం తో 14 మంది మహిళలు గాయపడగా,వారిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు అది తెలుసుకున్న అయన వెంటనే ఆసుపత్రి సిబ్బంది తో ముచటించారు,బాధితుల కు తీవ్ర గాయాలయ్యాయి, మహిళలకు ఎముకలు విరిగిపోయాయి. వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వారు తెలియజేశారు. ఇంతలో, దుకాణ యజమాని పని ప్రదేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాడని బాధితుల బంధువులు ఆరోపించారు.వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు.

ప్రమాదం గురైన వారు ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎన్టీఆర్ నగర్ చెందిన వారిగా గుర్తించారు.

భాధితులకి తాను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చారు. హాస్పిటల్ సిబందితో తో మాట్లాడి ప్రమాదం జరిగిన వారికీ ఏలాంటి ఇబంది కలగవద్దు అని, వారికి త్వరగా నయం కావాలని కోరారు. వైద్యానికి సంబంధించి ఎంత ఖర్చు ఐనా సరే మెరుగైనా వైద్యం అందుంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు ప్రజల అండగా వెంట ఉంటుందని తెలియజేశారు.

# సదాశివపేటలో ఘనంగా బోనాల ఊరేగింపు.



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 1 5 ( ప్ర జా బ ల ం )** స ం గా రె డ్డి జిల్లా:సంగారెడ్డి/సదాశివపేటలోని గొల్ల కేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు,108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా నిర్వహించి దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా,మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్,పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం,చిల్వర్ రవి,గొల్ల కేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి ఆంజనేయులు,చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్,కార్యదర్శి చింత శేఖర్,కార్యవర్గ సభ్యులు వెంకటాపురం నాగేష్,ఉపాధ్యక్షులు నర్సింలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉంది కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి జూలై 15:**సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకోరావాలని చేవెళ్ల పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నార

మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ... ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చన్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు.



దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని,
భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు.
ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
మీడియా వర్క్ షాప్ కు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, పీఐబి డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిపీసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విధ్యాదర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లాలోని మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు భవిష్యత్‌కు బాటలు వేయాలి: కలెక్టర్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 15:** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా.విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు

మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి లోని మహత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీలని సందర్శించి నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు, సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టు లు కష్టంగా ఉన్నాయా అలాగే ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా విధ్యార్దులు వాటర్ ట్యాంక్ మరమ్మతుల వలన నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, డోర్స్, ఫ్యాన్స్, భోజనం వంటి సమస్యలతో ఇబ్బందులు వస్తున్నాయని విద్యార్దులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి ట్యాంకును వెంటనే మరమ్మతులు చేపట్టాలని, భోజనం, టిఫిన్స్, తయారుచేసే సామాగ్రిని కోనుగోలుకు చర్యలు తీసుకోవాలని, డోర్లు, ఫ్యాన్లు తక్షణమే రిపేర్లు చేయించి వాడకంలో తీసుకోవాలని ఆదేశించారు. అలానే ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్దులను భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు, అలాగే క్రీడలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని.బియ్యం, కూరగాయలను బాగా కడగాలని..వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, హెడ్ మాస్టర్ , తదితరులు పాల్గొన్నారు

## నిన్న ఆగ్రహంతో ఊగిపోయిన రాజేశ్వరమ్మ, నేడు శాంతించింది. ఆది శ్రీనివాస్ నా పెద్ద కొడుకు, రాజేశ్వరమ్మ.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తన ఇల్లు కోల్పోయిన రాజేశ్వరమ్మ అనే మహిళ, వేములవాడ అభివృద్ధి కోసం నా ఇల్లు పోయిన పర్వాలేదు అంటూ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంగళవారం స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడిన రాజేశ్వరమ్మ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై నాకు పూర్తి నమ్మకం ఉందని, ఆయన నన్ను కలిసి మాట్లాడి, నాకు పూర్తి భరోసా ఇచ్చారు అని, మా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ కూడా ఇచ్చారని ఆమె తెలిపారు. సోమవారం రోజున ఇల్లు కూల్చి వేసే సమయంలో ఆవేదనలో కొన్ని మాటలు మాట్లాడిన విషయాన్ని ఆమె వివరిస్తూ, ఇల్లు కోల్పోతున్న బాధతో పోలీసుల నుంచి ఎదురైన ఒత్తిడితో ఏమి చేయాలో అర్థం కాక ఆవేశంలో ప్రభుత్వాన్ని అనరాని మాటలు అన్నానని, కానీ నాకు వేరే ఎలాంటి దురుద్దేశం లేదు అని ఆమె అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాకు పెద్ద కొడుకు లాంటివాడు, పెద్దలు, సోమవారం రోజు నేను అన్న మాటలు తప్పుగా అర్థం చేసుకోవద్దు అని స్పష్టం చేశారు.

# 6 .47 లక్షల రేషన్ కార్డులను కేసీఆర్ హాయం లో పంచాం

## మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి



...నిన్న రేషన్ కార్డుల పంపిణీ పేరు మీద తుంగతుర్తి లో ప్రభుత్వ ఖర్చు తో సభ కు జనాలను తీసుకొచ్చారు

..అది పూర్తిగా అధికారిక కార్యక్రమం

...నేను రేవంత్ రెడ్డి స్థాయికి దిగజారను

...సీఎం ఎంత మొత్తుకున్నా సభ లో జనం నుంచి స్పందన లేదు

..సీఎం అబద్దాలు మాట్లాడుతుంటే ప్రజలు ఎందుకు స్పందిస్తారు ?

..సీఎం లేని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు మాలిన చర్య

..బూతులు తిడితేనైనా స్పందిస్తారని సీఎం బూతులకు తెగ బడ్డారు

..సీఎం కు సంస్కారం ,బుద్ధి పెరగలేదు

...సీఎం మాట్లాడిన మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారు

..కేసీఆర్ హయం లో రేషన్ కార్డులు ఇవ్వలేదని సీఎం అబద్దాలు మాట్లాడారు

..జూలై 2021 లో ప్రతి పక్ష నేతగా భట్టి విక్రమార్క తన నియోజకవర్గం లో రేషన్ కార్డులు పంచినట్టు అప్పట్లో ట్వీట్ చేశారు

..ఇప్పటి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీ గా బీ ఆర్ ఎస్ లో ఉన్నపుడు రేషన్ కార్డుల పంపిణీ గురించి ప్రతికల్లో ప్రకటనలు ఇచ్చారు

...చౌటుప్పల్ లో అప్పటి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షం లో నేను రేషన్ కార్డులు పంచాను

..6 .47 లక్షల రేషన్ కార్డులను కేసీఆర్ హాయం లో పంచాం

..నా వాదన ను తప్పని నిరూపిస్తే చెంప దెబ్బ కొట్టించుకోవడానికి సిద్ధం

..కాంగ్రెస్ నేతలు చెంప దెబ్బలు తినడానికి సిద్ధం కావాలి

...దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని యేండ్లు అవుతున్నా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూడటం ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ వైఫల్యం వల్ల కాదా ?

..గతం లో కేసీఆర్ జిల్లా పర్యటనలకు వచ్చినపుడు కొత్త కార్యక్రమాలు ప్రకటించే వారు

..నిన్న సీఎం తుంగతుర్తి లో తిట్లు తప్ప ఏమీ ఇవ్వలేదు

..కాంగ్రెస్ టీడీపీ పాలన వల్లే నల్లగొండ లో ఫ్లోరోసిస్ మహమ్మారి 2 లక్షల మందిని కబళించింది

...నీళ్ల విషయం లో అన్యాయం చేసి మళ్ళీ ఏవో చెబుతున్నారు

..మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే నల్లగొండ ను 40 లక్షల మెట్రిక్ టన్నుల స్థాయికి తీసుకెళ్లింది కేసీఆర్ కాదా ?

..వ్యవసాయాన్ని నల్లగొండ జిల్లా లో కేసీఆర్ పండగ లా మార్చాం

...కాంగ్రెస్ పాలన వచ్చాక ఒక్క ఎకరాకు అయినా అదనం గా నీరొచ్చిందా ?

...నల్లగొండ జిల్లాకు వచ్చిన కాళేశ్వరం జలాలకు కేసీఆర్ హారతి ఇచ్చిన దృశ్యాలు చూడలేదా ?

...మూడు మెడికల్ కళాశాలలు జిల్లాకు తెచ్చింది కేసీఆర్ కాదా ?

..యాదాద్రి ని అద్భుత దైవ క్షేత్రంగా తీర్చిదిద్దింది కేసీఆర్ కాదా ?

..ఎన్నికల కోసం వేసిన రైతు భరోసా పాతది .యాసంగి ది వానా కాలం ది వేయాలి

..రైతాంగానికి ఇంకా 27 వేల కోట్ల రూపాయలు రేవంత్ ప్రభుత్వం బాకీ ఉంది

..కాంగ్రెస్ టీడీపీ పాలన లో నల్లగొండ పల్లెల పరిస్థితి ఎలా ఉండేది ..కేసీఆర్ వచ్చాక ఎలా అయిందో ప్రజలకు తెలియదా ?

...నిన్న కూడా తుంగతుర్తి లో సీఎం వచ్చే కన్నా ముందు కూడా కాంగ్రెస్ నేతలు తన్నుకున్నారు

..మళ్ళీ ఫ్యాక్షన్ రోజులు తెస్తున్నారు

..కేసీఆర్ పాలన లో నల్లగొండ లో ఎలాంటి రాజకీయ కక్షలకు సంబంధించిన కేసులు లేవు

..పదేళ్ల పాలన లో మాది నీళ్ల కోసం ఆరాటం

..ఇపుడు కమీషన్ల కోసమే కాంగ్రెస్ నేతల ఆరాటం

..కార్యక్రమం ఏది అని చూడకుండా రేవంత్ అన్ని పాత్రలు తానే వేస్తున్నాడు

..రేవంత్ చర్యలు వీధీ బాగోతాలను మించి పోయాయి

..కాళేశ్వరం సాక్షిగా నేను చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నా

..కేసీఆర్ కు మూడు రోజులు టైమ్ ఇస్తే కన్నెపల్లి పంప్ హౌజ్ మోటార్లు ఆన్ చేసి చూపిస్తాం

..ఏ పంప్ హౌజ్ ల దగ్గరైనా చర్చ పెడదాం

...కాళేశ్వరం లో అన్నీ బాగానే ఉన్నాయి .ఏవీ కులాలేదని నిరూపిస్తాం

...గోదావరి ని కావాలనే ఎండబెడుతున్నారు

...సీఎం వచ్చినా సరే ,మంత్రి వచ్చినా సరే రైతు సమక్షంలో చర్చకు సిద్ధం

..కాళేశ్వరం ఎవరిది తప్పయితే రైతు చేతిలో చెంప దెబ్బ తిందాం

..మహిళలకు వడ్డీ లేని రుణాలు ,ఉద్యోగాల భర్తీ విషయం లో రేవంత్ రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలే

..రేవంత్ స్థాయికి దిగజారి నేను మాట్లాడాలని కొందరు కోరుకుంటున్నారు .నేను అలా చేయను

..రేవంత్ మాట్లాడింది ప్రతిదీ అబద్ధమని సాక్ష్యాలతో నిరూపించా

..నేను సోడా కలిపానో ,నీళ్లు కలిపానో పక్కన బెట్టు ..రేవంత్ లాగా గురు దక్షిణ కింద క్రిష్ణా ,గోదావరి జలాలను కిందకు తరలించలేదు

..బనక చర్ల పై చంద్రబాబు రాసిచ్చిన వాక్యాలనే రేవంత్ చదువుతున్నారు

...తాను ఏదీ మాట్లాడినా రాసే ,చూపే భాజా బజంత్రీ మీడియా ఉందనే అహంకారం తో రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు

...నల్లగొండ జిల్లాల్లో కాంగ్రెస్ మహామహులనే మట్టికరిపించా .భవిష్యత్ లో కూడా నేనేంటో నిరూపిస్తా

...నల్లగొండ జిల్లా లో రేవంత్ తెలంగాణ సాయుధ పోరాట వీరుల పేర్లు తీసుకున్నారు .వారంతా పోరాడింది కాంగ్రెస్ జమీందార్ల మీదే

...ఒక్కో సారి మనం ఎంత మంచిగా పంట సాగు చేసినా పంట కంటే లొట్ట పీసు చెట్లే ఎక్కువ గా మొలుస్తాయి

..ఇపుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేల రూపం లో నల్లగొండ జిల్లా లో లొట్ట పీసు చెట్లు మొలిచాయి

...నా ఆస్తులు రేవంత్ ఆస్తుల గురించి మీడియా నే నా గ్రామం ,రేవంత్ గ్రామం వెళ్లి విచారణ చేయాలి

..సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విజ్ఞత తో మాట్లాడితే మంచిది

..నల్లగొండ జిల్లా లో ఇపుడు ఎన్నికలు పెట్టినా బీ ఆర్ ఎస్ అన్ని స్థానాలు గెలుచుకుంటుంది

.ఎన్నికలు వచ్చినపుడు ఎవరి సంగతి ఏమిటో ప్రజలే తేలుస్తారు .కాంగ్రెస్ ఎంత రెచ్చగొట్టినా మేము రెచ్చిపోము

..మేము 25 యేండ్లుగా సంయమనమే పాటిస్తున్నాం

..స్వీయ నియంత్రణ అవసరమని నిన్న సుప్రీం కోర్టు కూడా చెప్పింది

(ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత ,ఎన్ .భాస్కర్ రావు ,రవీంద్ర కుమార్ ,కె .ప్రభాకర్ రెడ్డి ,బీ ఆర్ ఎస్ నేత ఒంటెద్దు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు )

# గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై కేటీఆర్ ఆవేదన



సంవత్సరకాలంలో గురుకులాల్లో వెయ్యికి పైగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగినట్లు వచ్చిన నివేదికపై కేటీఆర్ ఆవేదన

ఒక్క సంవత్సర కాలంలో వేల మంది విద్యార్థులు కల్తీ ఆహారంతో ఫుడ్ పాయిజన్‌కు గురవడం, 100 మందికి పైగా విద్యార్థులు చనిపోవడం ప్రభుత్వ పూర్తిస్థాయి వైఫల్యం.

రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలి.

ఈ సంఘటనలు జరిగిన తరువాత కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం రేవంత్ నియంతృత్వ అమానవీయ పాలనకు నిదర్శనం రేవంత్ రెడ్డి ఇంత మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా, ఆత్మహత్యలు చేసుకున్నా, మరణాల పాలయ్యినా పట్టించుకోకపోవడం నేరపూరిత నిర్లక్ష్యం.

గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చాను.

ఈ అంశాన్ని మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతిసారి రాష్ట్ర మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు.

ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోలేదు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇంతటి అమానవీయ సంఘటనలపై చర్యలు తీసుకోవాలి.

రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఒక్క సమీక్ష చేయడానికి కూడా సమయం కేటాయించలేకపోయారు.

పిల్లలు కలిగిన ఒక తండ్రిగా అడుగుతున్న%ొ% ఈ అంశంలో ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం బదులు విషం పెడితే ముఖ్యమంత్రి ఊరుకుంటాడా%ొ

%ఇదే పరిస్థితి ముఖ్యమంత్రి పిల్లలకు జరిగితే కూడా ఇలానే వదిలేస్తారా?

దయచేసి ముఖ్యమంత్రి ఈ అంశాన్ని గంభీరంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మన కుటుంబ సభ్యులు, మీ కుటుంబ సభ్యులు నష్టపోతే మీరు ఊరుకుంటారా?

మీ పిల్లలకు ప్రభుత్వం విషం కలిపిన ఆహారం పెడితే మౌనంగా ఉంటారా?

ఇన్ని దారుణాలు జరుగుతున్నా బాధ్యత ఎవరిది?

ముఖ్యమంత్రి గతంలో అన్నట్లే ఇప్పుడు ఎవరు బాధ్యులు? ఎవరినీ ఉరితీయాలో చెప్పాలి.

# అర్హులైన పేదలకి డబుల్ బెడ్ రూములు కేటాయించాలి

## -పట్టణ టిడిపి అధ్యక్షుడు వాసాల సంపత్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 15**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పాల చెట్టు ప్రాంతంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ లోకి గాను కాంగ్రెస్ ప్రభుత్వంలో 243 మంది లబ్ధిదారులకు ప్రకటించి ఇంకా 317 మంది లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ అన్నారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా పనులు కాకుండానే అసంపూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అట్టహాసంగా ఇచ్చిందన్నారు. డబుల్ బెడ్ రూంలో కనీస సౌకర్యాలు రోడ్డు త్రాగునీరు డ్రైనేజీ వాటర్ లీకేజ్ సమస్యలను నెలకొన్నాయని అన్నారు. వర్షాకాలం కావడంతో అడవిని తలపించే విధంగా పిచ్చి చెట్లు మొలిచి విష కీటకాలు పాములు దోమలు ఇతరత్రా సమస్యలతో ఇక్కడ ప్రజలు భయభ్రాంతులతో కాలం వెలదీస్తున్నారన్నారు. మంత్రి వెంటనే స్పందించి అరకోరగా ఉన్న వసతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు పిచ్చి చెట్లను తొలగించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు ఆర్ జయ, కారం రాజు, జూపాక సంధ్య, సామా నాగేష్, చాట్లపల్లి రాజేష్ మంజుల, కవిత, మమత, ఉడ్నాల సత్యనారాయణ, సన తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో టీబీ నిర్మూలనకు ప్రత్యేక వైద్య శిబిరం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), 2025** నాటికి ట్యూబర్ క్లోసిస్ ( టీబి ) నిర్మూలనే లక్ష్యంగా వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రంలో మంగళవారం రోజున ప్రత్యేక ఉచిత టిబి వైద్య శిబిరం నిర్వహించబడింది. డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ప్రజలలో ఆరోగ్యం పై అవగాహన పెంచడంతోపాటు, నొప్పులు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 102 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా,18 మందికి తెమడ పరీక్షలు చేయగా, వీరిలో 12 మందిని మరింత పరీక్షల నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఎక్స్- రే కోసం పంపించారు.

ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా న్యాకో కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ టిబి నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల సహకారం కూడా ఈ లక్ష్యసాధనలో కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు ప్రవచని, ఆరోగ్య పర్యవేక్షకు గంగమరాజు, సీనియర్ టిబి సూపర్వైజర్ గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, ఏఎన్ఎంలు వెంకట్ లక్ష్మి, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ వినతి పత్రం ఇచ్చిన బద్దం సతీష్ గౌడ్ ,గులాబ్ శ్రీనివాస్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రమాద కరంగా వున్న ఉమెన్స్ కాలేజ్ వాల్ ను తొలిగించి ప్రజల ప్రాణాలను రక్షించాలని మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కు విన్నపం. గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ మరియు ఈసమియా బజార్ వెల్ఫేర్ కమిటీ తరఫున వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ని కలిసి ఈసమియా బజార్ ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ వద్ద ప్రమాదకరంగా వున్న ఉమెన్స్ కాలేజ్ వాల్ ను తొలగించి ప్రయాణికుల, స్థానిక ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరిన వెంటనే వైస్ ఛాన్సెలర్ స్పందించి సమస్య ను పరిశీలించి పరిష్కారం కు సహకరిస్తానని తెలుపుతూ ఈ యొక్క సమస్యను ముఖ్య మంత్రి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది అన్ని వైస్ ఛాన్సెలర్ కు తెలియచేయడం జరిగింది అని తెలిపిన బద్దం సతీష్ గౌడ్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ కన్వీనర్, గులాబ్ శ్రీనివాస్, అశోక్, గాలి గణేష్ కుమార్, శివ కుమార్, చేతనే తదితరులు పాల్గొన్నారు



42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ధూంధాం పోస్టర్ ఆవిష్కరణ

బీసీల హక్కుల సాధనలో భాగంగా, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ధూంధాం పోస్టర్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ లో కొత్త కళాకారుడు వచ్చాడు గాంధీ భవన్ లో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** బీజేపీ లో పాత కళాకారులు పోయి కొత్త కళాకారుడు వచ్చాడు..

రాంచందర్ రావు మాటల్లో సబ్జెక్ట్ లేదు.

రాంచందర్ రావు కు మతి మరుపు ఉన్నట్లు ఉంది..

గత పదేళ్ల తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం పై రుద్దుతున్నారు.

మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రేషన్ కార్డు లలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఫోటో ఎందుకు పెట్టలేదు.

ఆర్ఆర్ఆర్ , మెట్రో ఫేజ్ 2 దగ్గర మోడీ ఫోటో లు పెడతాం.


బ్రిటీష్ హాయాంలోనే కొందరు మైనారిటీ ముస్లిం లను బీసీ లలో చేర్చారు..

బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా మైనారిటీ ముస్లిం లు బీసీ లలోనే ఉన్నారు.

రాంచందర్ రావు విషయపరిజ్ఞానం పెంచుకుంటే మంచిది..

గత పదేళ్ళలో ఏరోజైనా తుంగతుర్తి అభివృద్ధి గురించి జగదీష్ రెడ్డి మాట్లాడాడ..

గంజి లేని జగదీష్ రెడ్డి బెంజ్ లో ఎలా తిరుగుతున్నాడు ..




కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆధ్వర్యంలో నేడు బెంగళూరు లో జరగనున్న ఏఐసీసీ ఓబీసీ నేషనల్ అడ్వైజరీ మండలి సమావేశంలో పాల్గొనడానికి బెంగళూరు వెళ్లిన ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు అనిల్ కుమార్ జైహింద్, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, బీకే.హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే పూర్ణిమ యాదవ్ మరియు ఇతర నేతలు.

# రాజన్న ఆలయం వద్ద భక్తులకు, అన్నార్తులకు అన్నదానం.

## మేము సైతం అంటూ అన్నదాన కార్యక్రమంలో సేవలందించిన మహిళా మణులు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1544 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 అన్నార్తులకు, భక్తులకు అన్నదానం తో పాటు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేటి అన్నదాతలుగా అమోఘ భావన - సృజన్ భరద్వాజ దంపతులు, చిరంజీవి ఆవియన్ క్రిత్, ఘర్షకుర్తి సన్వి కశ్యప్ , ఘర్షకుర్తి సంహిత, చొప్పకట్ల హర్షిత, చొప్పకట్ల శివ, రాఘవ కృష్ణ, కొమ్మన వంచి శ్రీలేఖ - రఘు కార్తీక్ దంపతులు, పుట్టినరోజు సందర్భంగా ఎర్ర శ్రీనివాస్- మంజుల దంపతులు, కుమారుని పుట్టినరోజు సందర్భంగా చిలుక కావ్య- దేవదాస్ దంపతులు, మరియు శాశ్వత అన్నదాతలు ఉన్నారని ట్రస్ట్ సభ్యులు తెలియచేశారు.

నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోద్యాల వేణు, పాత సంతోష్, పొలాస రాజేందర్, నక్క వేణు, గౌండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, పిట్టల రాజకుమార్, శ్రీనివాస్, వజ్జల కిషోర్, చొప్పకట్ల భాను, ఘర్షకుర్తి సావిత్రి, ఘర్షకుర్తి ఉమా, ఘర్షకుర్తి సంధ్యారాణి, తల్లం రమ, మల్లారం రాజ్యలక్ష్మి, వాణి, చొప్పకట్ల కృష్ణవేణి, చొప్పకట్ల ఉష, కొఠారి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీపై పరువునష్టం వ్యాఖ్యల కేసులో రాహుల్ గాంధీకి బెయిలు మంజూరు

లక్నోజూలై 15 : ఇండియన్ ఆర్మీపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఆయనకు ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు మంగళవారంనాడు బెయిలు మంజూరు చేసింది. రూ.20,000 వ్యక్తిగత పూచీకత్తు, రెండు ష్యూరిటీలు సమర్పించాలని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అలోక్ వర్మ ఆదేశించారు. తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేశారు.రాహుల్ మంగళవారంనాడు కోర్టు ముందు హాజరుకాగా, గతంలో ఐదు పర్యాయాలు ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. 2020లో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణల సమయంలో భారత సైనికుల మనోభావాలను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాత్సవ ఈ పిటిషన్ వేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో సరిహద్దుల్లోని పరిస్థితిని రాహుల్ ప్రస్తావిస్తూ, అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను 'కొడుతుంటే' మీడియా ఎలాంటి ప్రశ్నలు వేయడం లేదని అన్నట్టు పిటిషనర్ పేర్కొన్నారు. భారత సైనికుల మనోభావాలను రాహుల్ దెబ్బతీశారని ఆరోపించారు.

# గ్రానైట్ వ్యాపారి ధాతృత్వం. విద్యార్థులకు ఉచితంగా షూస్ పంపిణీ. గ్రానైట్ వ్యాపారి వెంకటాద్రి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన అష్టలక్ష్మి గ్రానైట్స్ అధినేత వెంకటాద్రి చిన్నపిల్లలపై తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఫాజుల్ నగర్ పాఠశాలలో చదువుతున్న 82 మంది విద్యార్థులకు ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. విద్యార్థుల ముఖాల్లో ఆనందాన్ని నింపిన ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా రెండు గదుల్లో గ్రానైట్ ఫ్లోరింగ్ వేయించడానికి వెంకటాద్రి హామీ ఇచ్చారు. అలాగే కోతుల కారణంగా జరుగుతున్న నష్టాన్ని తగ్గించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, లక్ష్మీనారాయణ, గౌతమి, సంధ్య, అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వెంకటాద్రి కి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రానైట్ అధినేత వెంకటాద్రి మాట్లాడుతూ ప్రవాస భారతీయులు ( ఎన్ఆర్ఐ )లు ముందుకు వచ్చి, పుట్టిన గ్రామాన్ని, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.



## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15 :**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాసరావు కొనసాగుతారని తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com